# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 265, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) సోమవారం - 09 - డిసెంబర్ - 2024


### గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీకి లైన్ క్లియర్
## పిటిషన్ కొట్టేసిన సుప్రీంకోర్టు



హైదరాబాద్ : తెలంగాణ గ్రూప్ 1 పరీక్షల నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వానికి నోటిఫికేషన్ తో పాటు మెయిన్స్ పరీక్షల నిర్వహణను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్ ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు అడ్డంగులు తొలగిపోయినట్లు అయింది. ఇప్పటికే మెయిన్స్ పరీక్షలు కూడా పూర్తి

### డబ్బులిచ్చి మరీ బెల్ట్ దెబ్బలు..
## శ్రీకాకుళం జిల్లాలో ఘటన.. వీడియో వైరల్



శ్రీకాకుళం : డబ్బులిచ్చి మరీ బెల్ట్ దెబ్బలు.. అసభ్య పదజాల దూషణలు.. ఒకటి కాదు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఆరోపణలు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారిన వీడియో వెనుక ఉన్న ఉదంతమిది. శ్రీకాకుళంలోని ఆర్మీ కోచింగ్ సెంటర్ లో అభ్యర్థులను అమానుషంగా కొడుతున్నారని,

### మాజీ సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించనున్న ప్రభుత్వం..
## మంత్రి పొన్నం కీలక ప్రకటన!




: తెలంగాణలో రేపటి నుంచి మూడు రోజుల పాటు జరిగే విజయోత్సవాలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ప్రభుత్వం ఆహ్వానించనుంది. ప్రభుత్వం తరపున ఆహ్వానాన్ని అందించేందుకు కేసీఆర్ సమయం కోరిన ప్రభుత్వం. తెలంగాణ విగ్రహ ఆవిష్కరణకు రావాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను ఆహ్వానిస్తున్నామని

## ప్రారంభం దొంగ మల్లన్న జాతరకు వేళాయె..! ఈనెల 30 వరకు ఉత్సవాలు




హైదరాబాద్ : జగిత్యాల జిల్లాకు తూర్పున 12 కిలోమీటర్ల దూరంలో స్వామివారి ఆలయం ఉంది. ఈనెల 6 నుంచి 30 వరకు ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతాయి. భక్తిశ్రద్ధలతో దండివారంతో బోనాలు సమర్పిస్తారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో శ్రీమల్లికార్జునస్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే దొంగమల్లన్నగా..షష్టి మల్లన్నగా మిగతా 2లో..

# ఫ్యూచర్ సిటీగా విశాఖ
## -ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మారుస్తా

-ఏఐ సాయంతో మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

-ఏపీకి ఉన్న వనరుల్లో కీలకమైనది తీర ప్రాంతం

- సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు




విశాఖపట్నం : నాలెడ్జ్ ఎకానమీకి విశాఖపట్నం ఫ్యూచర్ సిటీగా మారుతోందన్నారు సీఎం చంద్రబాబు. ఉత్తమ నగరాలలో ఒకటిగా నిలుస్తుందన్నారు. టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, నాలెడ్జ్ ఎకానమీలో యువత కీలకంగా మారారని అన్నారు.విశాఖపట్నంలో నేషనల్ డీప్ టెక్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌కు హాజరయ్యారు. సదస్సును ప్రారంభించిన అనంతరం మాట్లాడారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రపంచంలో ఎటు చూసినా టెక్నాలజీపై చర్చ జరుగుతోందన్నారు. దీని కారణంగా అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. జీవితంలో అది కూడా ఓ భాగంగా మారిందన్నారు.దేశం, విదేశాల్లో ఉన్న ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారేనని గుర్తు చేశారు. ఐటీ గురించి ఎవరు మాట్లాడినా హైటెక్ సిటీ మిగతా 2లో..




## మార్కెట్ సెంటిమెంట్ పై పెద్దగా ప్రభావం చూపలేదు..

ముంబై : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఎంపిసి సమావేశంలో వరుస కీలక ప్రకటనల తరువాత డిసెంబర్ 6 న భారత ఈక్విటీ మార్కెట్లు ఫ్లాట్ గా ముగిశాయి. రెపో రేటును 6.5% వద్ద కొనసాగించాలని, నగదు నిల్వల నిష్పత్తిను 50 బేసిస్ పాయింట్లు తగ్గించాలని ఆర్బీఐ నిర్ణయం తీసుకుంది. సెంట్రల్ బ్యాంక్ తీసుకున్న ఈ నిర్ణయం మార్కెట్ సెంటిమెంట్ పై పెద్దగా ప్రభావం చూపలేదు. కీలక వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచడం ఇది వరుసగా పదకొండవ సారి.ఆర్బీఐ ప్రకటించిన సీఆర్ఆర్ తగ్గింపు నిర్ణయంపై మార్కెట్ లో కొంత సానుకూలత వ్యక్తమైంది. దీనివల్ల బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీ మరింత పెరుగుతుందని ఇన్వెస్టర్లు భావించారు. అయినప్పటికీ, భారతదేశ ఆర్థిక దృక్పథం, ద్రవ్యోల్బణంపై ఆందోళనల కారణంగా మార్కెట్ లు కొంత మందగించాయి. ఆర్బీఐ తన 2025 ఆర్థిక సంవత్సరం వాస్తవ జీడీపీ వృద్ధి అంచనాను 7.2 శాతం నుంచి 6.6 శాతానికి తగ్గించి, ద్రవ్యోల్బణ లక్ష్యాన్ని 4.5 శాతం నుంచి 4.8 శాతానికి పెంచింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, మందగించిన వృద్ధి అనే ద్వంద్వ సవాళ్లు ఇప్పుడు తెరపైకి వస్తుండటంతో ఆర్థిక రికవరీ సుస్థిరతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ద్రవ్యోల్బణం ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తుంది. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని ప్రజల కొనుగోలు శక్తిని క్షీణింపజేస్తోంది.



## నిందితులు మళ్లీ జైలుకి వెళ్లడం ఖాయమా?


వివేకానంద కేసులో కొత్త మలుపు..

ఒకే రోజు రెండు పిటిషన్లు,

న్యూఢిల్లీ :శుక్రవారం ఆ పిటీషన్ సీజేఐ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ముందుకొచ్చింది. దీనిపై విచారణ జరిగిన సుప్రీంకోర్టు, సీబీఐతోపాటు భాస్కర్‌రెడ్డికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ మార్చి మొదటి వారానికి వాయిదా వేసింది. వైఎస్ వివేకానందరెడ్డి కేసు అనేక మలుపులు తిరుగుతోందా? ఒకేసారి సుప్రీంకోర్టులో ఎందుకు రెండు పిటిషన్లు దాఖలు అయ్యాయి? నిందితులు మళ్లీ జైలుకి వెళ్లడం ఖాయమా? న్యాయస్థానం తీర్పు ఏ విధంగా ఉండబోతోంది? ఇవే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో నిందితుడిగా భావిస్తున్న ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని మిగతా 2లో..

# గోదావరి తీరం వెంబడి ప్రకంపనలు
## కాళ్ల కింద కదులుతోన్న భూమి..

### భూకంప తీవ్రత ఎంత?



హైదరాబాద్ :మహారాష్ట్ర మొదలుకుని తెలంగాణ, ఇటు ఏపీ దాకా ప్రకంపనలు విస్తరించాయి. మొత్తం 225 కిలోమీటర్ల దాకా వెళ్లాయి. సో పొద్దున పొద్దున్నే ఈ ప్రకంపనలు రావడంతో చాలా సేపటి దాకా ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కాలేదు. మేడారం మహబూబాబాద్ ప్రాంతాల్లో తీవ్రత బాగానే వచ్చింది. భూ ప్రకంపనలు క్లియర్ గా అర్థమయ్యాయి. సీసీ ఫుటేజ్ లలో చాలా మంది బయటకు రావడం, ఇండ్లు ఎందుకు ఊగిపోతున్నాయో ఆశ్చర్యంగా చూడడం వంటివి రికార్డ్ అయ్యాయి. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రొయ్యూరు గ్రామంలో భూమి కంపించడంతో ఇంటి గోడ కూలింది. ఫ్యాన్లు ఊగాయి. సీసీ కెమెరాలు షేక్ అయ్యాయి.తెలంగాణను హై ఇంటెన్సిటీ ఎర్త్ క్వేక్ వణికించింది. గత 55 ఏళ్లలో ఈ స్థాయి ప్రకంపనలను

### పవన్ జాతీయ నేత..
## చంద్రబాబు వృద్ధుడు..

అసలే తనపై విమర్శలు వస్తున్న వేళ, కూటమిలో చీలిక తెచ్చేలా వైసీపీ ప్లాన్ వేసిందని అందులో భాగమే విజయసాయిరెడ్డి ట్వీట్ అంటూ టీడీపీ సోషల్ మీడియా రిప్లై ఇస్తోంది. అంతేకాదు కాకినాడ పోర్టు వ్యవహారంలో ఇరుక్కున్న విజయసాయి రెడ్డి తన రాజకీయ చతురత చూపించేందుకు తెగ ఆరాటపడుతున్నారని కూటమి రివర్స్ అటాక్ ఇస్తోంది. మరి పవన్ కళ్యాణ్ ఈ ట్వీట్ కి ఎటువంటి రిప్లై ఇస్తారన్నది వెయిట్ అండ్ సీ.

### వైసీపీ ఎంపీ ట్వీట్ :




విజయవాడ : జాతీయ ప్రజాదరణ కలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ అంటూ.. ఏపీలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమికి ప్రాతినిధ్యం వహించే సత్తా పవన్ కే ఉందని, డిప్యూటీ సీఎం గా పవన్ అందరికీ ఆదర్శమంటూ ట్వీట్ చేశారు.

### పవన్ ఎఫేక్ట్ : ఏపీలో వారికి చుక్కలే..
## రేషన్ అక్రమ రవాణాపై సిట్ ఏర్పాటు..




అమరావతి : రేషన్ బియ్యం అక్రమ రవాణాన్ని అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల తరచూ రేషన్ బియ్యం అక్రమ రవాణా విషయం వార్తల్లో నిలుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బియ్యం అక్రమ దారులకు ఇక చుక్కలేనని చెప్పవచ్చు. కాకినాడ పోర్టును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనిఖీ చేసిన సమయంలో రేషన్ బియ్యం దేశాలకు దాటుతున్న విషయం వెలుగులోకి వచ్చింది.దీనితో ఒక దశలో రేషన్ బియ్యం సరఫరాను నిలిపివేసి, లబ్దిదారులకు డబ్బులు అందజేసే ప్రక్రియ పై సైతం ప్రభుత్వాలు చర్చలు సాగించాయి. కానీ సామాన్య కుటుంబాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్న ఆలోచనతో ప్రభుత్వం ఆ విషయంపై వెనక్కు తగ్గిందని సమాచారం.



## ఛలో ఢిల్లీ' కార్యక్రమం విరమించుకున్న రైతులు

ఢిల్లీ: పంటలకు మద్దతు ధరను చట్టబద్ధం చేయాలని కోరుతూ పంజాబ్ రైతులు తలపెట్టిన 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం గత కొన్ని రోజులుగా ఉద్రిక్తతలు సృష్టిస్తోంది. కూడా ఢిల్లీ సరిహద్దుల్లో శంభు వద్ద మరోసారి ఉద్రిక్తత నెలకొంది. ముందుకు చొచ్చుకువస్తున్న రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీసులకు, రైతులకు మధ్య జరిగిన తోపులాటలో పలువురు రైతులు గాయపడ్డారు. రైతులను నిలువరించేందుకు పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. రైతులు కూడా కదం తొక్కుతుండడంతో పరిస్థితి ఎటు దారితీస్తుందన్న దానిపై ఆందోళన నెలకొంది. అయితే, పరిస్థితిని అంచనా వేసిన రైతులు 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం విరమించుకున్నారు. కొందరు రైతులు గాయపడిన నేపథ్యంలో, ముందుకు వెళ్లకపోవడమే మంచిదని రైతు సంఘాల నేతలు నిర్ణయించుకున్నారు.

## రేవంత్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల చేసిన హరీశ్ రావు

తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి

విజయోత్సవాలు చేసుకుంటున్న కాంగ్రెస్

చార్జిషీట్లు విడుదల చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ

నేడు చార్జిషీట్ విడుదల చేసి ప్రభుత్వాన్ని ఏకిపారేసిన హరీశ్ రావు



హైదరాబాద్: తమ ఏడాది పాలనపై ఓవైపు అధికార కాంగ్రెస్ విజయోత్సవాలు జరుపుకుంటుంటే విపక్ష బీఆర్ఎస్, బీజేపీ పక్షాలు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ చార్జిషీట్లు విడుదల చేస్తున్నాయి. తాజాగా, బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు కూడా రేవంత్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ పాలన రైతుల సంక్షేమానికి రాహుకాలం అని, వ్యవసాయానికి గ్రహణం అని అభివర్ణించారు. అధికారంలోకి రాగానే రుతణమాఫీపై మొదటి సంతకం పెడతానని హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక హామీని నిలుపుకోలేదని ఆరోపించారు. కనిపించిన దేవుడి మీదల్లా ఒట్లు పెట్టి నాలుగు కోట్ల ప్రజలను మోసం చేయగలిగినోడికి... మూడు కోట్ల దేవతలను మోసం చేయడం పెద్ద విషయమా?

## గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీకి లైన్ క్లియర్
# పిటిషన్ కొట్టేసిన సుప్రీంకోర్టు

మొదటి పేజి తరువాయి

దీంతో గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు అడ్డంగులు తొలగిపోయినట్లు అయింది. ఇప్పటికే మెయిన్స్ పరీక్షలు కూడా పూర్తి అయిన సంగతి తెలిసిందే.ప్రిలిమ్స్ లో తప్పులు ఉన్నాయని.. మెయిన్స్ పరీక్షలకు అభ్యర్థుల ఎంపికతో కొత్త నోటిఫికేషన్ ను సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఇక్కడ ఊరట లభించకపోవటంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై పలుమార్లు విచారణ జరిపిన ధర్మాసనం. నోటిఫికేషన్ రద్దు చేయటం కుదరని స్పష్టం చేసింది. ఈ మేరకు దాఖలైన పిటిషన్లను డిస్మిస్ చేసింది.సుప్రీంకోర్టు ఆదేశాలతో గ్రూప్ 1 పరీక్షలు రాసిన అభ్యర్థులకు ఊరట లభించినట్లు అయింది. ఇప్పటికే రెండుసార్లు పరీక్షలు రద్దు కావటంతో అభ్యర్థులు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారు. ఈసారి కూడా రద్దు అయితే ఎలా అన్న అనుమానాలను కూడా వ్యక్తం చేశారు. ఇటు హైకోర్టులో అటు సుప్రీంకోర్టులో కూడా గ్రూప్ 1 రిక్రూట్ మెంట్ కు గ్రీన్ సిగ్నల్ రావటంతో అడ్డంకులన్నీ తొలగిపోయినట్లు అయింది.మరోవైపు గ్రూప్ 1 ఫలితాలపై టీజీపీఎస్సీ ఫోకస్ పెట్టింది. ఇటీవలనే మెయిన్స్ పరీక్షలు పూర్తి కాగా జవాబు పత్రాల మూల్యాంకనాన్ని ప్రారంభించింది. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం పూర్తి కాగానే మెరిట్ జాబితాను సిద్ధం చేయనుంది. ఒక్క పోస్టుకు ఇద్దరిని ఎంపిక చేసి వారి ధ్రువపత్రాలను పరిశీలించనుంది.ఇదంతా కూడా పూర్తి చేసేందుకు రెండు నుంచి మూడు నెలల సమయం పట్టనుంది. తుది ఫలితాలను ఫిబ్రవరి మాసంలో ప్రకటించాలని టీజీపీఎస్సీ యోచిస్తోంది. ఇందుకు ఫిబ్రవరి 20వ తేదీలోపే ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది.ఈ సమయం దాటినా ఆ తర్వాతి నెలలోనైనా ఫలితాలు రావొచ్చు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ కు మరికొన్ని పోస్టులను జత చేసిన సంగతి తెలిసిందే. మొత్తం 563 పోస్టులకు 2024 ఫిబ్రవరి 19న ప్రకటన జారీ చేసింది. 4,03,645 మంది అప్లికేషన్లు చేసుకోగా జూన్ 9న ప్రిలిమినరీ ఎగ్జామ్ జరిగింది. మెయిన్స్ పరీక్షలకు 31,382 మంది అభ్యర్థులు ఎంపిక కాగా వీరిలో 21,093 మంది మెయిన్స్ పేపర్లు రాశారు. వీరి ధ్రువపత్రాలను పరిశీలించి తుది ఫలితాలను ప్రకటించనున్నారు.

## డబ్బులిచ్చి మరీ బెల్ట్ దెబ్బలు..
# శ్రీకాకుళం జిల్లాలో ఘటన.. వీడియో వైరల్

మొదటి పేజి తరువాయి

శ్రీకాకుళంలోని ఆర్మీ కోచింగ్ సెంటర్ లో అభ్యర్థులను అమానుషంగా కొడుతున్నారని, మంత్రి నారా లోకేష్ న్యాయం చేయాలని పలువురు ట్విట్టర్ వేదికగా విన్నవించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఆ వీడియో వెనుక ఉన్న అసలు కథ ఏమిటో తెలుసుకుందాం.శ్రీకాకుళంలో ఇండియన్ ఆర్మీ కాలింగ్ పేరిట కోచింగ్ సెంటర్ ను బసవ రమణ అనే వ్యక్తి గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇక్కడికి కోచింగ్ కు వచ్చే అభ్యర్థుల వద్ద లక్షల డబ్బులు తీసుకొని కోచింగ్ ఇస్తారని. అలాగే ఎవరైనా డబ్బులు అడిగితే దాడికి దిగుతారని నిర్వాహకుడిపై పలుమార్లు ఆరోపణలు వినిపించాయి. ఈ ఆరోపణలకు తావిచ్చేలా ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అది కూడా ఈ కోచింగ్ సెంటర్ ఆగడాలను అరికట్టాలని ఏకంగా మంత్రి నారా లోకేష్ కి ట్విట్టర్ వేదికగా ట్యాగ్ చేయడం విశేషం.అయితే ఈ వీడియో ఏడాదిన్నర క్రితం తీసిన వీడియోగా వెల్లడైంది. ఈ ఘటన ఎప్పుడు జరిగినా, అందులో ఓ యువకుడిని నిర్వాహకుడు రమణ విచక్షణా రహితంగా బెల్ట్ తో కొట్టడం, ఆ దెబ్బలకు యువకుడు కేకలు వేయడం చూడవచ్చు. ఈ వీడియో వైరల్ కావడంతో కోచింగ్ సెంటర్ గురించి పలు ఆరోపణల పర్వం ప్రస్తుతం అధికమైంది. గతంలో అమ్మాయిల గదుల్లో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారన్న ఆరోపణలు కూడా ఈ సెంటర్ పై వినిపించాయి. పోలీసులు కూడా రంగంలోకి దిగి విచారించగా, మా సమ్మతం మేరకు వస్తువుల భద్రత కోసమే కెమెరాలు ఏర్పాటు చేయమని చెప్పినట్లు అక్కడి అమ్మాయిలు చెప్పడం విశేషం.ఏదిఏమైనా వైరల్ అవుతున్న వీడియో పాతదే అయినప్పటికీ, సదరు నిర్వాహకుడిపై పోలీసులు చర్యలు తీసుకొనే పరిస్థితి కనిపిస్తోంది. బయట అల్లరి పనులు చేయడంతోనే, నిర్వహకుడి అలా కొట్టినట్లు కూడా తెలుస్తోంది. ఈ వీడియోపై వైసీపీ రెస్పాండ్ అయింది. కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు రమణ ఏకంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అనుచరుడని, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వైసీపీ డిమాండ్ చేసింది. పోలీసులు మాత్రం తమకు ఫిర్యాదు అందితే, తప్పక చర్యలు తీసుకుంటామని తెలుపుతున్నారు.

## మాజీ సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించనున్న ప్రభుత్వం..
# మంత్రి పొన్నం కీలక ప్రకటన!

మొదటి పేజి తరువాయి

తెలంగాణ విగ్రహ ఆవిష్కరణకు రావాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను ఆహ్వానిస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ముఖ్యమంత్రి గురువారం చెప్పిన విధంగా ప్రతిపక్ష నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ 9వ తేదీన జరిగే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ఆహ్వానించడానికి వారి సిబ్బందికి సమాచారం ఇచ్చి సమయం ఇవ్వాల్సిందిగా అడుగుతున్నామని మంత్రి తెలిపారు.వాళ్ళు సమయం ఇచ్చిన దాని ప్రకారంగా పోయి వాళ్ళందరికీ తెలంగాణ ప్రభుత్వం పక్షాన ఆహ్వానం ఇవ్వడం జరుగుతుందన్నారు.వారు ఈ సమావేశానికి రావాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వం తరుపున విజ్ఞప్తి చేస్తున్నాను అని మంత్రి పొన్నం ఓ వీడియో విడుదల చేశారు.ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఈనెల 7,8,9 తేదీలలో జరిగే ముగింపు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇటీవల తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం కూడా నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు,హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా,రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, జీఏడీ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## పవన్ ఎఫెక్ట్ : ఏపీలో వారికి చుక్కలే..
# రేషన్ అక్రమ రవాణాపై సిట్ ఏర్పాటు..

మొదటి పేజి తరువాయి

కానీ సామాన్య కుటుంబాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్న ఆలోచనతో ప్రభుత్వం ఆ విషయంపై వెనక్కు తగ్గిందని సమాచారం. ఎలాగైనా అక్రమ రేషన్ బియ్యం రవాణాను అడ్డుకట్ట వేయాలన్న ఉద్దేశంతో సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్ లాల్ ను ప్రభుత్వం రంగంలోకి దించింది.రాష్ట్రవ్యాప్తంగా బియ్యం అక్రమ రవాణాపై నమోదైన కేసులను విచారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సిట్ ఏర్పాటు చేసింది. సిట్ చైర్మన్ గా ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్ లాల్ ను నియమించి, 5 మంది అధికారులను విచారణ కమిటీ సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. కాకినాడ పోర్టు అక్రమ రేషన్ బియ్యం వ్యవహారం నుండి, రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న ఈ దందాపై సిట్ విచారణ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఏ మేరకు అక్రమ రవాణా సాగిందో తెలుసుకునే అంశాలపై సైతం సంబంధిత అధికారులతో సిట్ సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.కాకినాడ పోర్టు కేంద్రంగా అక్రమ రేషన్ బియ్యం రవాణా ఘటనపై ఇప్పటికే వైసీపీని ఉద్దేశించి కూటమి పార్టీలు విమర్శల జోరు సాగిస్తున్నాయి. ఇక రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అసలు నిజాన్ని నిగ్గు తేల్చేందుకు ప్రభుత్వం సిట్ ను ఏర్పాటు చేయడంతో బియ్యం అక్రమదారుల గుండెలు గుభేల్ మంటున్నాయట. నిజాయితీ గల పోలీస్ అధికారిగా పేరుగల వినీత్ బ్రిజ్ లాల్ ను నియమించడం వెనుక, ఈ తతంగంలో ఎవరి జోక్యం ఉన్నా వదిలి పెట్టకుండా చర్యలు తీసుకోవాలన్నది ప్రభుత్వ ఉద్దేశంగా తెలుస్తోంది.

## ప్రారంభం దొంగ మల్లన్న జాతరకు వేళాయె..!
# ఈనెల 30 వరకు ఉత్సవాలు

మొదటి పేజి తరువాయి

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో శ్రీమల్లికార్జునస్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే దొంగమల్లన్నగా..షష్టి మల్లన్నగా పూజలు అందుకుంటున్నారు. ఏటా మార్గశిర మాసం శుద్ధపంచమితో మొదలుకొని షష్టిఏడు వారాలపాటు భక్తుల పాలిట ఇలవేల్పుగా విరజిల్లుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఉత్తరాన 62 కిలోమీటర్ల దూరంలో.. ఆలయంలో ఏటా మార్గశిరమాసం శుద్ధ పంచమి రోజున మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం, దండివారం జాతర, నాగవెల్లితో మహావైభవంగా ప్రారంభమై మార్గశిర బహుళ త్రయోదశి చివరి రోజు వరకు షష్టిఏడు వారాలు జాతర సాగుతుంది. స్వామి వారికి ప్రీతికరమైన ఆది, బుధవారాల్లో జాతర భక్తులతో సందడిగా ఉంటుంది. భక్తులు మల్లన్నను దర్శించుకుని పట్నాలు వేసి బోనాలు సమర్పిస్తారు.డిసెంబర్ 6న రాత్రి 9 గంటలకు స్వామివారి కళ్యాణం, 7న దండి వారం, 9న సోమవారం నాగవెల్లి (పెద్దపట్నం), అగ్ని గుండాలు, 11నుంచి ప్రతి ఆది, బుధవారాల్లో జాతర ఉంటుంది. చివరి రోజు ఈనెల 30న సోమవారం మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, చండిహవనం, పూర్ణాహుతితో జాతర ముగుస్తుంది.దండి వారంతో ఈనెల 30 వరకు జరిగే జాతర సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తుంది. జగిత్యాలలోని పాత బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో విక్రమ్, ఫౌండర్ ట్రస్టీ శాంతయ్య తెలిపారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బంది కలగనీయొద్దని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మల్లన్నపేటలోని మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. క్యూలైన్లు, పార్కింగ్ సౌకర్యంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.

# గోదావరి తీరం వెంబడి ప్రకంపనలు

మొదటి పేజి తరువాయి



తెలంగాణను హై ఇంటెన్సిటీ ఎర్త్ క్వేక్ వణికించింది. గత 55 ఏళ్లలో ఈ స్థాయి ప్రకంపనలను తెలంగాణ చూడలేదు. జనరల్ గా హైదరాబాద్ సేఫ్ జోన్ అంటే సెస్మిక్ టర్మినాలజీలో సెకండ్ జోన్ లో ఉంది. అలాంటిది ఇక్కడ కూడా ప్రకంపనలు రావడం భూమి లోపల పొరల్లో మార్పులకు కారణమా అన్న డౌట్లు పెరుగుతున్నాయి. ములుగు జిల్లా మేడారం సమీపంలో రిక్టర్ స్కేల్ పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇదే ఎపిసెంటర్. భూమిలోపల 40 కిలోమీటర్లలోతులో మొదలైన ప్రకంపనలు నలు మూలలా విస్తరించాయి.నిజానికి గోదావరి రివర్ బెల్ట్ లో స్వల్ప భూప్రకంపనలు కామనే. కానీ ఇది మాత్రం కామన్ కాదు. ఎందుకంటే గత 55 ఏళ్లలో తెలంగాణలో రిక్టర్ స్కేల్ పై 5.3 తీవ్రతతో భూకంపం రావడం ఇదే తొలిసారి. నిజానికి ఎపిసెంటర్ ములుగు జిల్లా మేడారం సమీపంలో ఉండడం, అది అటవీ ప్రాంతం కావడంతో పెద్దగా నష్టం జరగలేదు. అదే 5.3 తీవ్రత పట్టణ, నగర ప్రాంతాల్లో వచ్చి ఉంటే ప్రాణ, ఆస్తి నష్టాలు జరిగి ఉండేవి. అంతేకాదు భూమిలోపల 40 కిలోమీటర్లలో భూ ఫలకాలు కదిలాయి. అందుకే పెద్దగా ఎఫెక్ట్ పడలేదు. అదే పదికిలోమీటర్ల లోతులోనే వచ్చి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదంటున్నారు. మిగతా ప్రాంతాలకు ప్రకంపనలను తీసుకెళ్లింది. ముఖ్యంగా గోదావరి తీరం వెంబడి ఈ తీవ్రత కనిపించింది. ములుగు నుంచి మొదలైన ప్రకంపనలు మహారాష్ట్రలోని నాగ్ పూర్, చంద్రపూర్ దాకా వెళ్లాయి. ఇక మన దగ్గర నిజామాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్, వరంగల్, మంచిర్యాల, భద్రాచలం, కొత్తగూడెం, ఖమ్మం, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు దాకా వెళ్లాయి. సో ఈ ఎఫెక్ట్ తో అన్ని ప్రాంతాల జనం షేక్ అయ్యారు. అయితే 3 నుంచి 10 సెకెండ్ల వ్యవధిలోనే ప్రకంపనలు ఆగిపోయాయి. అయితే ఈ ఎఫెక్ట్ ఇప్పటితో ఆగిపోదంటున్నారు సైంటిస్టులు. ఆఫ్టర్ షాక్స్ కంటిన్యూ అవుతాయి. అంటే భూమి లోపలి పొరలు అడ్జస్ట్ అవడానికి ఇంకాస్త సమయం పడుతుంది. ఈ గ్యాప్ లో ఏదైనా జరిగే అవకాశాలుంటాయంటున్నారు సైంటిస్టులు.నిజానికి గోదావరి తీరం వెంబడి భూ ప్రకంపనలు కామన్ గా వస్తూనే ఉంటాయి. ఇవి రిక్టర్ స్కేల్ పై 4 కంటే తక్కువ తీవ్రతతో నమోదవుతుంటాయి. సో ఇవి పెద్దగా ఎక్స్ పీరియన్స్ చేసే అవకాశం ఉండదు. నార్మల్ గా ఉంటుంది. కానీ ఇప్పుడు 5.3 తీవ్రత రావడమే చర్చనీయాంశంగా మారింది. కాలం గడిచేకొద్దీ తీవ్రత పెరుగుతోందా అన్న డౌట్లు వస్తున్నాయి. గోదావరి బేసిన్ లో పరిస్థితులు మారిపోతున్నాయా అన్న క్వశ్చన్లు పెరుగుతున్నాయి. పెద్దపల్లి, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, భద్రాచలం ఈ ఏరియాల్లో ఎప్పుడూ ప్రకంపనలు వస్తూపోతూనే ఉంటాయి. పైగా ఈ గోదావరి బేసిన్ వెంట బొగ్గు గనులు కూడా ఉన్నాయి. అందులో కొన్ని ఓపెన్ కాస్ట్, మిగితావి భూగర్భ గనులు. దీంతో భూమి పొరల్లో అడ్జస్ట్ మెంట్లు జరిగినప్పుడు ఈ బేసిన్ లోనే భూమి కంపిస్తుంటుంది. ఇప్పుడది మరింత పెరిగిందంటే?గోదావరి రీజియన్?ను భూకంప ప్రాంతాల్లో రెండో రీజియన్?లో చేర్చారు. ఈ ప్రాంతంలో వచ్చే భూప్రకంపనల వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం ఉండదు. 1869 నుంచి వచ్చిన భూకంపాలను పరిశీలిస్తే 2 నుంచి 5 లోపే రిక్టర్? స్కేల్?పై నమోదవుతూ వచ్చాయి. కానీ ఇప్పుడు మాత్రం 5.3 తీవ్రతగా రికార్డైంది. గోదావరి అడుగు భాగాన హెచ్చు తగ్గులు ఎక్కువగా ఉన్నాయి. నేల స్వభావాన్ని బట్టి గోదావరి ప్రాంతంలో గ్రాబెన్? నిర్మాణం ఉంది. దీనివల్ల భూమిపై పొరలు మాత్రమే కంపిస్తాయి. సో ఇప్పుడు వచ్చిన భూకంపాన్ని లైట్ తీసుకోవడానికి లేదు. అలాగని భయపడాల్సిన పని కూడా లేదు. కానీ అబ్జర్వేషన్స్ చూస్తే తీవ్రత అంతకంతకు పెరుగుతుండడమే ఆందోళన కలిగించే విషయం. తెలంగాణ పరిధి గోదావరి బేసిన్ లో 1869 నుంచి భూప్రకంపనలను రికార్డు చేస్తూ వస్తున్నారు. అయితే ఇప్పుడు 5.3 తీవ్రత కీలకంగా మారింది.భద్రాచలం ప్రాంతంలో 5.7 తీవ్రతతో వచ్చిన భూకంపమే ఈ ప్రాంతంలో ఇప్పటి వరకు ఉన్న రికార్డు. ఇది 55 ఏళ్ల క్రితం జరిగింది. మరి ఇప్పుడు అంతే స్థాయిలో రావడం పెద్ద ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదు. కానీ అప్పుడు వచ్చింది భద్రాచలం చుట్టుపక్కలకే పరిమితం అయింది. కానీ ఇప్పుడు వచ్చింది మాత్రం వైల్డ్ ఫైర్ అంటున్నారు. ఎందుకంటే 200 నుంచి 300 కిలోమీటర్లను కవర్ చేసింది. ఈ స్థాయిలో టెక్టానిక్ ప్లేట్స్, ఇంట్రాప్లేట్ స్ట్రెస్ మూమెంట్ ఉండడం సైంటిస్టుల్లో కొత్త చర్చకు దారి తీసింది.భూమి క్రస్ట్, మాంటిల్, కోర్ అన్న మూడు భాగాలుగా ఉంటుంది. అయితే ఈ మూడు పొరల్లో చాలా మార్పులు జరుగుతూనే ఉంటాయి. భూఫలకాల మధ్య అడ్జస్ట్ మెంట్లు రోజూ ఉంటాయి. అయితే సరైన దిశలో సరైన విధంగా మూమెంట్ ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ ఈ మూమెంట్ డిస్టర్బ్ అయితే షాక్స్ ఉపరితలం దాకా వస్తుంటాయి. ఇప్పుడు ములుగు జిల్లా కేంద్రంగా వచ్చిన భూకంపం చాలా సవాళ్లను, ప్రశ్నలను తెరపైకి తెచ్చింది. నిజానికి మనదగ్గర ఈ భూప్రకంపనలను అబ్జర్వ్ చేసేందుకు ఎన్‌జిఆర్ఐ సంస్థ 41 మానిటరింగ్ స్టేషన్స్ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఏర్పాటు చేసింది. వీటి ద్వారా ప్రకంపనలను ఎప్పటికప్పుడు రికార్డు చేస్తున్నారు. తాజాగా వచ్చిన ప్రకంపనలను అనలైజ్ చేసే పనిలో ఉన్నారు.సహజంగా నది పరివాహక ప్రాంతాల్లో భూకంపం వచ్చినప్పుడు సుమారు 300 కిలోమీటర్ల దూరంలో దాని ప్రభావం ఉంటుంది. దాంతోనే హైదరాబాద్ సహా ఏపీ, మహారాష్ట్రలోనూ పలుచోట్ల భూమి కనిపించిందంటున్నారు. ఇది గోదావరి తీరం ములుగు ప్రాంతంలో మొదలై స్వల్పంగా కృష్ణానది దాకా ఎఫెక్ట్ చూపించింది. నాగ్ పూర్, చంద్రపూర్, నిజామాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్, వరంగల్, మంచిర్యాల, ములుగు, భద్రాచలం, కొత్తగూడెం, ఖమ్మం, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు ఇలా ప్రకంపనలు వ్యాపించాయి. ఈసారి 5.3 తీవ్రతతో భూకంపం వచ్చింది కాబట్టి.. రాబోయే రోజుల్లో కూడా మళ్లీ ఇలాంటి భూకంపాలు వచ్చే ప్రమాదం ఉంది. అంటే వాటిని ఆఫ్టర్ షాక్స్ గా పిలుస్తారు. అంటే భూఫలకాలు అడ్జస్ట్ అయ్యే వరకు ఇలాంటి ప్రకంపనలు వస్తూనే ఉంటాయి. కొద్ది రోజుల తర్వాత తగ్గుతాయి. ఇలాంటి సందర్భాల్లో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న పాత ఇండ్లు, మట్టిగోడలు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలంటున్నారు. 2015లో నేపాల్‌లోని గూరా? జిల్లాలో వచ్చిన భూకంపం తర్వాత ప్రకంపనలు రెండేళ్ల పాటు కొనసాగాయి. దాదాపు 480 సార్లు ప్రకంపనలు రికార్డు అయ్యాయి. దానివల్ల అక్కడి ప్రజలు నెలల తరబడి ఇళ్ల ముందు టెంట్లు వేసుకుని ఉండాల్సి వచ్చింది. సో మన దగ్గర ఆ స్థాయి క్వేక్ రాలేదు కాబట్టి భయపడాల్సిన పని లేదంటున్నారు సైంటిస్టులు.ప్రతి 50 సంవత్సరాలకి ఒకసారి భూమిలోని ప్లేట్స్ సర్దుకుంటూ ఉంటాయి. సునామీలు వచ్చే అంత ప్రమాదకరమైన భూకంపమైతే తెలుగు రాష్ట్రాలకు లేదు. సో ఇదే భద్రాచలం దగ్గర 1969లో 5.7 తీవ్రతతో భూకంపం వస్తే 55 ఏళ్ల తర్వాత ఇదే గోదావరి తీరంలో 5.3 తీవ్రతో వచ్చింది. సో దీన్ని నేచురల్ ప్రాసెస్ గా చూడాల్సిందే అని కొందరు సైంటిస్టులు అంటున్నారు. ఇంకొందరు అబ్జర్వేషన్స్, స్టడీస్ పెంచాలంటున్నారు. నిజానికి తెలుగు రాష్ట్రాల భౌగోళిక ప్రాంతం యాక్టివ్ గా కదిలే ప్లేట్లకు దూరంగా ఉంది. సో భూకంపాల వల్ల భారీ నష్టాలు జరిగే ప్రమాదం చాలా తక్కువే.నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ ప్రకారం హైదరాబాద్ లో భూకంపాల ప్రమాదం చాలా తక్కువ. ఇక్కడ అప్పుడప్పుడు స్వల్ప భూకంపాలు సంభవించినా అవి ప్రాణ, ఆస్తినష్టం జరిగేంత స్థాయిలో ఉండవు. తాజా భూకంపం కూడా అలాంటిదే. భూకంపాల నుంచి హైదరాబాద్ ఫుల్ సేఫ్ జోన్. అందుకే ఇప్పుడు ప్రకంపనలు సిటీదాకా వచ్చినా ఎలాంటి నష్టం కూడా జరగలేదు. కేవలం భూకంపాలే కాదు ప్రకృతి విపత్తుల ప్రమాదం హైదరాబాద్ లో చాలా తక్కువ. ఇది దక్కన్ పీఠభూమి ప్రాంతం. సముద్ర మట్టానికి చాలా ఎత్తులో ఉంటుంది. ఇది కూడా సిటీ చాలా సేఫ్ గా ఉండటానికి మరో ప్రధాన కారణం. ప్రకృతి విపత్తులు, భూకంపాలు ఎక్కువగా సంభవించే పరిస్థితి లేకపోవడం వల్లే హైదరాబాద్ లో చాలా అంతర్జాతీయ సంస్థలు తమ ఆఫీసులను ఇక్కడే ఏర్పాటు చేసుకున్నాయి. సో ఈ ప్రకంపనలు హైదరాబాద్ ను ఏమీ చేయలేవని సైంటిస్టులు అంటున్నారు.భూకంపాలు ఫోర్ షాక్స్, మెయిన్ షాక్స్, ఆఫ్టర్ షాక్స్ గా ఉంటాయి.

# ఫ్యూచర్ సిటీగా విశాఖ

మొదటి పేజి తరువాయి

జీవితంలో అది కూడా ఓ భాగంగా మారిందన్నారు.దేశం, విదేశాల్లో ఉన్న ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారేనని గుర్తు చేశారు. ఐటీ గురించి ఎవరు మాట్లాడినా హైటెక్ సిటీ ప్రస్తావన వస్తుందన్నారు. అప్పట్లో ఐటీ రంగంలో అవకాశాలు అంది పుచ్చుకున్నామన్నారు. ఇప్పుడు డీప్ టెక్నాలజీ సరికొత్త ఆవిష్కరణ కేంద్రమైందన్నారు. దీన్ని అందుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందన్నారు.ఏఐ సాయంతో మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తామన్నారు. అంతేకాదు ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మారుస్తామని మనసులోని మాట బయటపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ అభివృద్ధికి ఒక విజన్ ప్రకారం ముందుకు వెళ్లామన్నారు. పెట్టుబడులు దగ్గర నుంచి మానవ వనరుల వరకు అన్నీ ఒక విజన్ ప్రకారమే పని చేశామన్నారు.ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్య విధానాలతో ప్రభుత్వం ముందుకెళు_న్నట్లు వివరించారు సీఎం. టూరిజం సెక్టార్‌లో కొత్త విధానాలు తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నామని, దీంతోపాటు డ్రోన్లు కీలకంగా మారిన విషయాన్ని నొక్కి వక్కాణించారు. నదుల అనుసంధానంతో నీటి కొరత ఉందని, ఉత్పత్తుల సరఫరాలో ఏపీ గ్లోబల్ హబ్‌గా మారుతోందన్నారు. ఏపీకి ఉన్న వనరుల్లో కీలకమైనది తీర ప్రాంతమని, పెట్టుబడులు పెట్టేవారికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.

## మార్కెట్ సెంటిమెంట్ పై
# పెద్దగా ప్రభావం చూపలేదు..

మొదటి పేజి తరువాయి

ద్రవ్యోల్బణం ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తుంది. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని ప్రజల కొనుగోలు శక్తిని క్షీణింపజేస్తోంది. ప్రస్తుత త్రైమాసికంలో ద్రవ్యోల్బణం పెరుగుతుందని, కూరగాయల ధరల్లో కాలానుగుణ దిద్దుబాట్ల కారణంగా ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో మాత్రమే ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉందని రిజర్వ్ బ్యాంక్ అంచనా వేస్తోంది.సిఆర్ఆర్ కోత, ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణంపై ఆందోళనల నేపథ్యంలో నిఫ్టీ 50 సెషన్ ను 0.12 శాతం స్వల్ప నష్టంతో 24,677 వద్ద ముగించింది. సెన్సెక్స్ 0.07 శాతం స్వల్ప నష్టంతో 81,709 వద్ద ముగిసింది. దాంతో, ఐదు రోజుల విజయ పరంపరకు బ్రేక్ పడింది. అయితే, నిఫ్టీ వారాంతపు లాభం 2.27 శాతంగా, సెన్సెక్స్ వారాంతపు లాభం 2.39% గా నమోదైంది.నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 ఇండెక్స్ వరుసగా 11వ సెషన్ లో తన విజయ పరంపరను కొనసాగించింది, 0.82% పెరిగి 19,492 కు చేరుకుంది. 4.51% బలమైన లాభంతో వారాన్ని ముగించింది. సీఆర్ఆర్ ను తగ్గించడం ద్వారా, ఆర్థిక వ్యవస్థలోకి రూ .1.16 లక్షల కోట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ పెరిగిన లిక్విడిటీ ఆర్థిక వృద్ధిని ఉత్తేజపరుస్తుందని భావిస్తున్నారు. సెక్టోరల్ పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే, నిఫ్టీ మెటల్ మెరిసింది. మీడియా స్టాక్స్ వెనుకబడ్డాయి. సెక్టోరల్ ఇండెక్స్ లలో నిఫ్టీ మెటల్ 1.23% లాభంతో ముందంజలో ఉండగా, నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్, నిఫ్టీ ఆటో, నిఫ్టీ పీఎస్ యూ బ్యాంక్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఇవన్నీ 0.42 శాతం నుంచి 1.09 శాతం మధ్య లాభాలతో ముగించాయి.

సూచన: ఏదైనా పెట్టుబడి నిర్ణయాలు తీసుకునే ముందు సర్టిఫైడ్ నిపుణులను సంప్రదించాలని మేము పెట్టుబడిదారులకు సలహా ఇస్తున్నాము.కోస్తా లీడర్ యాజమాన్యం....

# పవన్ జాతీయ నేత.. చంద్రబాబు వృద్ధుడు..




మొదటి పేజి తరువాయి

ఏపీలో అధికారంలో ఉన్న ఎన్డిఏ కూటమికి ప్రాతినిధ్యం వహించే సత్తా పవన్ కే ఉందని, డిప్యూటీ సీఎం గా పవన్ అందరికీ ఆదర్శమంటూ ట్వీట్ చేశారు. అలాగే ఏపీ యువ రాష్ట్రమని, అటువంటి రాష్ట్రానికి 75 ఏళ్ల వృద్ధుడైన పెద్దమనిషి నాయకత్వం వహించలేడని సీఎం చంద్రబాబును ఉద్దేశించి ట్వీట్ చేయడం ఇప్పుడు పొలిటికల్ హాట్ టాపిక్ గా మారింది.జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను పొగడ్తలతో ముంచెత్తారు ఆ వైసీపీ ఎంపీ. గతంలో పవన్ పై విమర్శల జోరు సాగించిన వైసీపీ ఎంపీ, ఒక్కసారిగా పొగడ్తల వర్షం కురిపించారు. కారణాలు ఏవైనా 75 ఏళ్ల వృద్ధుడు అంటూ ఏకంగా సీఎం హోదాలో గల చంద్రబాబును విమర్శించడం వెనుక పెద్ద ప్లాన్ ఉన్నట్లు టాక్. ఇంతకు పవన్ ను పొగిడిన ఆ వైసీపీ ఎంపీ ఎవరంటే.. విజయసాయిరెడ్డి.ఇటీవల విజయసాయి రెడ్డి పేరు ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. దానికి ప్రధాన కారణం కాకినాడ పోర్ట్. కాకినాడ పోర్ట్ లో సెజ్ లకు సంబంధించి బెదిరించిన కేసులో ఏ2 గా విజయసాయి రెడ్డి ఉన్నారు. కాకినాడ పోర్టు ఉదంతం వెలుగులోకి తెచ్చింది పవన్ కళ్యాణ్. కాకినాడ పర్యటన సమయంలో పవన్ కళ్యాణ్ చేసిన హంగామాతో అధికారుల ఉరుకులు పరుగులు మనం చూశాం. అంతేకాదు పోర్టు అక్రమాల పుట్టగా తయారైందని, రేషన్ అక్రమ రవాణాకు ప్రధాన కేంద్రంగా మారి స్మగ్లింగ్ తరహా బిజినెస్ జరుగుతుందన్నది పవన్ ఆరోపణ. దీనితో అధికార యంత్రాంగం కూడా అప్రమత్తమై పోర్టు వద్ద ప్రస్తుతం నిఘా ఏర్పాటు చేశారు.ఈ సమయంలోనే విజయసాయి రెడ్డి పేరు వార్తల్లో నిలిచింది. అది కూడా బెదిరింపులకు సంబంధించి వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, విజయసాయి రెడ్డి, పలువురిపై కేసు నమోదైంది. విజయసాయి రెడ్డి లక్ష్యంగా కూటమి నేతలు సీరియస్ కామెంట్స్ సాగిస్తున్నారు. అటువంటి తరుణంలో విజయసాయి రెడ్డి ఒకే ఒక్క ట్వీట్ తో సంచలనం సృష్టించారు. ఈ ట్వీట్ లో పవన్ ను పొగుడుతూ.. సీఎం చంద్రబాబును వృద్ధుడు అంటూ సంభోదించడం విశేషం.

వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో నిందితుడిగా భావిస్తున్న ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది వైఎస్ సునీత. భాస్కర్ రెడ్డి తరపున వాదనలు ఏ విధంగా ఉండబోతున్నాయి. అనారోగ్య సమస్యలు చూపిస్తూ న్యాయస్థానం నుంచి బెయిల్ పొందారు భాస్కర్‌రెడ్డి. ఆయన బెయిల్ రద్దు చేయాలంటూ ఇదే వరకే సీబీఐ, సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో ఆయన బెయిల్ రద్దుపై రెండు పిటీషన్లు పెండింగ్‌లో ఉన్నాయి.మరోవైపు వివేకానంద కేసును ఏపీ సర్కార్ దర్యాప్తు చేస్తోంది. ముఖ్యంగా ఒకప్పటి వివేకా పీఏ కృష్ణారెడ్డిని పోలీసులు విచారించారు. ఆయన చెప్పిన విషయాలను రికార్డు చేశారు. ఆ తర్వాత ఈ కేసులో మరో నలుగురు జగన్ బావమరిది ఈసీ సురేంద్రనాథ్ రెడ్డితోపాటు అవినాష్ బాబాయ్ మనోహర్ రెడ్డి, తమ్ముడు అభిషేక్ రెడ్డి, వైఎస్సార్ ట్రస్టు ఛైర్మన్ జనార్థన్ రెడ్డిలకు నోటీసులు జారీ చేశారు పోలీసులు.గురువారం విచారణకు రావాలని పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న ఆయా వ్యక్తులు డుమ్మా కొట్టారు. దీంతో పోలీసులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. గతేడాది డిసెంబర్‌లో కృష్ణారెడ్డి ఫిర్యాదుతో వివేకా కూతురు, అల్లుడు రాజశేఖర్ రెడ్డి, సీబీఐ ఎస్పీ రాంసింగ్‌పై కేసు నమోదు అయ్యింది. అయితే కొద్దిరోజుల కిందట ఈ కేసు విచారించేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం, ఆపై నోటీసులు జారీ చేయడం చకచకా జరిగింది.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై 'సిట్'




అమరావతి : రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్_సిట్)ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు శుక్రవారం జిఓ ఆర్‌టి నెంబరు 2103ను విడుదల చేసింది. ఈ బృందానికి సిఐడి ఐజి వినీత్ బ్రిజిలాల్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, ఆయనతోపాటు ఇందులో సిట్ ఎస్‌పి ఉమామహేశ్వర్, డిఎస్‌పిలు గోవిందరావు, అశోక్ వర్ధన్, రత్తయ్య, బాలసుందరరావును సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతోందని, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొందని వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి 13 ఎఫ్ఐఆర్‌లు కూడా రాష్ట్ర వ్యాప్తంగా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయా కేసులపై విచారణ జరిపి ప్రతి 15 రోజులకోసారి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని సిట్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించడానికి సిట్ బృందానికి ప్రత్యేక అధికారాలను కల్పించింది. తనిఖీలు, జప్తులు, అరెస్టులు చేసేందుకు కూడా అవకాశం ఇచ్చింది. సిట్‌కు అవసరమైన సమాచారం ఇవ్వాలని డిజిపి, హోంసెక్రటరీకి సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ సూచించారు.

# 74ఏళ్ల వయసులో గుడ్డు పెట్టిన పక్షి



ప్రపంచంలోనే అత్యంత వయస్సు గల అడవి పక్షి(74) గుడ్డు పెట్టిందని అమెరికా జీవశాస్త్రవేత్తలు తెలిపారు. విస్డమ్ అనే పొడవాటి రెక్కలున్న సముద్రపక్షి. లేసన్ ఆల్బాట్రాస్, హవాయి ద్వీపసమూహం యొక్క వాయువ్య అంచున ఉన్న మిడ్‌వే అటోల్ నేషనల్ వైల్డ్‌లైఫ్ రెఫ్యూజ్‌కి తిరిగి వచ్చి గుడ్డు పెట్టిందని నిపుణులు అంచనా వేశారు. విజ్డమ్, తన జంట పక్షితో కలిసి 2006 నుండి గుడ్లు పెట్టడానికి, పొదుగడానికి పసిఫిక్ మహాసముద్రంలోని అటోల్‌కు తిరిగి వచ్చారు. ఇవి జీవితాంతం సహజీవనం చేస్తూ, సంవత్సరానికి ఒక గుడ్డు పెడతాయి. ఆల్బాట్రాస్ తల్లిదండ్రులు దాదాపు రెండు నెలల పాటు గుడ్డును పొదిగిస్తారు. పిల్లలు పొదిగిన ఐదు నుండి ఆరు నెలల తర్వాత సముద్రానికి ఎగురుతాయి. అవి వాటి జీవితంలో ఎక్కువ భాగం సముద్రం మీదుగా ఎగురుతూ, స్క్విడ్ మరియు చేపల గుడ్లను తింటారు. ఈ పక్షి చివరిగా 2021లో పొదిగినట్లు నిపుణులు తెలుపుతున్నారు.

## రేవంత్ ఏడాది పాలనపై
# చార్జిషీట్ విడుదల చేసిన హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి

అని హరీశ్ రావు విమర్శించారు. "బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎంత ధాన్యం పండిందన్నది దాచినా దాగని సత్యం. 2014-15లో 68 లక్షల టన్నుల వరి పండితే... 2023-24లో 1.68 కోట్ల మెట్రిక్ టన్నుల వరి పండింది. 2014-15లో 1.31 కోట్ల ఎకరాలు ఉన్న సాగు విస్తీర్ణం... 2023-24 నాటికి 2.22 కోట్ల ఎకరాలకు పెరిగింది. ఇదంతా ఎవరి వల్ల సాధ్యమైందో రేవంత్ రెడ్డి చెప్పాలి" అని నిలదీశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో రోడ్డెక్కని రంగం అంటూ లేదని, విద్యార్థుల నుంచి అవ్వా తాత వరకు అన్ని వర్గాల వారిని రోడ్ల మీదికి తెచ్చిన గొప్పదనం రేవంత్ ప్రభుత్వానికే దక్కుతుందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి అక్కడ కూడా తన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నాడని, ఆయన మాట్లాడిన భాషకు అర్థం ఏమిటో ఆ దేవుడికే తెలియాలని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్ ఊసరవెల్లిలా రంగులు మార్చుతాడని, లగచర్ల రైతుల దెబ్బకు భయపడి ఇప్పుడు ఇండస్ట్రియల్ కారిడార్ అని మాటమార్చుతున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి ఉపాధి కల్పనపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే... కేటీఆర్ చెప్పినట్టు కల్వకుర్తిలో ఆయనకున్న 500 ఎకరాలను ఇచ్చేయాలని డిమాండ్ చేశారు.

## జంఝూటం వీడేంతవరకు పోరాటం...! జంఝూవతి సాధన సమితి ఏర్పాటు



పార్వతీపురం మన్యం,జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్- (శుభోదయం న్యూస్): ఒడిశాకు వెళ్లి ప్రభుత్వానికి విజ్ఞాపనలు 50 ఏళ్ల వర్ధంతి కార్యక్రమాలు నిర్వహణ బాధిత గ్రామాల్లో చైతన్య సభలు ఏర్పాటు జంఝూవతి రైతులు, అధికారులకు సన్మానాలుజంఝూవతి ఏర్పాటుకు కారకులైన కుటుంబాలకు కృతజ్ఞతలు చెప్పటంజంఝూవతి కాలువల వద్ద నిరసన కార్యక్రమాలు. జంఝూవతి ప్రాజెక్టుపై ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి అఖిలపక్ష సమావేశం తీర్మానం గత 50 ఏళ్లుగా రైతును ఊరిస్తున్న జంఝూవతి జంఝూటం వీడేంతవరకు నిరసన పోరాటం చేయాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు అన్నారు. ఆదివారం పార్వతీపురం పట్టణంలోని ఏపీ ఎన్.జి.ఓ.హోమ్ లో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అఖిలపక్షం సమావేశాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సమితి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, పలు సంఘాలు, సామాజికవేత్తలు, విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చుక్క భాస్కరరావు, మండల పకీరు నాయుడు, శ్రీహరి, ఎం. ఈశ్వరరావు, సిహెచ్ వెంకట నాయుడు, వి. శివకృష్ణ, వలిరెడ్డి కృష్ణ, సిహెచ్ హరి, రాగోలు పకీరు నాయుడు, రాగోలు సర్వేశ్వర రావు, బడే మృత్యుంజయరావు, మాన్యం రామకృష్ణ, చుక్క చంద్రరావు, బి. కృష్ణ, సిగడాం భాస్కరరావు, దేవుపల్లి సీతారాం, కోరాడ కాళీ కుమార్ తదితరులు జంఝూవతి ప్రాజెక్టు పై జరిగిన అఖిలపక్ష సమావేశంలో తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా అఖిలపక్షంలో పలు తీర్మానాలు చేశారు. పాలకులు, అధికారుల్లో చిత్తశుద్ధి లేకపోవడంతో గత 50 ఏళ్లుగా జంఝూవతి సమస్య సమస్యగానే మిగిలిందన్నారు. ఏపీలో, ఒడిస్సాలో, కేంద్రంలో సానుకూల ప్రభుత్వాలు ఉండటంతో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. దీనిలో భాగంగా జంజావతి సమస్య పరిష్కరించేంతవరకు వివిధ రూపాలలో, వివిధ స్థాయిల్లో నిరసన పోరాటం చేయాలని తీర్మానించారు. దీనిలో భాగంగా జంజావతి సాధన సమితి ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ సమితి ద్వారా సోషల్ మీడియాలో జంజావతి సమస్యను హోరెత్తించాలని నిర్ణయించారు. నెలకు కనీసం ఒకటి, రెండు సార్లైనా జంఝూవతిపై నిరసన కార్యక్రమాలు చేయాలన్నారు. ఒడిస్సా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం వద్దకు వెళ్లి జంఝూవతి సమస్యపై రైతులకు న్యాయం చేయాలని విజ్ఞాపనలు అందజేయాలని నిర్ణయించారు. జంఝూవతి నది వద్ద 50 ఏళ్ల వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానించారు. బాధ్యత గ్రామాల్లో రైతుల వద్ద చైతన్య సభలు నిర్వహించి, సమస్య పరిష్కరించుకునే దిశగా రైతుల్లో చైతన్యము నింపాలన్నారు. జంజావతి ప్రాజెక్టు గురించి త్యాగాలు చేసిన రైతులు, అధికారులకు సన్మానాలు చేయాలని తీర్మానించారు. జంజావతి ప్రాజెక్ట్ ఏర్పాటుకు కారకులైన కుటుంబాలకు కృతజ్ఞత చెప్పటం, కాలువలు వద్దకు వెళ్లి నిరసన కార్యక్రమాలు చేపట్టడం, జంగిల్ క్లియరెన్స్ చేపట్టడం తదితర కార్యక్రమాల ద్వారా ప్రభుత్వానికి రైతు సమస్యను చేరవేసి, జంఝూవతి సమస్య పరిష్కారమయ్యేలా కృషి చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. జంఝూవతి ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం లో ప్రాజెక్టు పూర్తవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## బాధితుల పక్షాన ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వం అందుబాటులో ఉంటుంది
## పౌరసరఫరరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్




విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్- (శుభోదయం న్యూస్):బొబ్బిలి నియోజకవర్గం రామభద్రపురం మండలం కి చెందిన పురుషోత్తం గారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా గెద్ద రాంప్రసాద్ గారు తీవ్రంగా గాయాలు పాలయ్యారు దీంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు నాదెండ్ల మనోహర్ గారు మృతుని కుటుంబానికి 5 లక్షలు రాంప్రసాద్ గాయకునికి 50 వేలు చెక్కును నిన్న విజయనగరంలో అందజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బొబ్బిలి నియోజకవర్గం డా గిరడ అప్పలస్వామి గారు, మహంతి ధనుంజయ్ పాల్గొన్నారు.

## నేడు రేపు పింఛన్లు తనిఖీ కార్యక్రమం!

టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పింఛన్లు పంపిణీలో దివ్యాంగులు ఇతర క్యాటగిరిల్లో అనర్హులు లబ్ధి పొందుతున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు రావడంతో వాటిని నిర్ధారించే క్రమంలో నేడు రేపు (సోమ మంగళ వారాల్లో) తనిఖీలు చేపట్టనున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో తొలి విడతలో ఒక్కో గ్రామ వార్డు సచివాలయాల పరిధిలోని గృహాలను సంప్రదించి పింఛన్ లబ్ధిదారుల అర్హతలను అధికార సిబ్బంది పరిశీలించనుంది.

## నేత్రపర్వంగా అయ్యప్ప పడిపూజ
## దైవచింతనతో మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని జెట్టిపాలెం గ్రామంలో గత రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ నేత్రపర్వంగా నిర్వహించారు. స్వామియే శరణం.. అయ్యప్ప శరణం.. శరణం అయ్యప్ప అంటూ భక్తుల అయ్యప్ప శరణు ఘోషతో గ్రామం మార్మోగింది. గురుస్వామి బద్దూరి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప పడిపూజలో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో శబరిమలై సన్నిధిని తలపించేలా ఆద్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ప్రత్యేక అలంకరణలతో దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలతో మండపం ప్రాంగణమంతా



శోభాయమానంగా తీర్చిదిద్దారు. మణికంఠుని నామస్మరణతో 18 మెట్లను పూలమాలలతో సుందరంగా అలంకరించి పడి వెలిగించారు. అనంతరం హరిహరసుతునికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అయ్యప్ప, గణపతి, కుమారస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు జరిపారు. అయ్యప్ప మాలధారులు భజనలతో హోరెత్తించారు. స్వామిని స్మరిస్తూ భజన,కీర్తిస్తూ గీతాలు పాడుతూ నృత్య ప్రదర్శనలు చేశారు. మాలధారులు కర్పూర హారతులు వెలిగించి పూజలు చేశారు. తెదేపా నేత మున్నా ప్రభురాజు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరై భక్తిశ్రద్ధలతో స్వామి పూజలను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని,నియమ నిష్ఠలతో దీక్షలు బూని అయ్యప్పలు చేసే పడిపూజ అందరిని అలరించి, ప్రతి ఒక్కరినీ ఆధ్యాత్మిక భావనకు గురిచేస్తుందన్నారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులు స్వీకరించారు.

## ఎంపీ వేమిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణం లోని కూరగాయల మార్కెట్ సెంటర్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నెల్లూరు పార్లమెంటు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తో పాటు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్డీఏ కూటమి తరఫున నెల్లూరు పార్లమెంటు ఎంపీగా భారీ మెజారిటీతో విజయం సాధించిన తర్వాత తొలిసారిగా కందుకూరు రావడంతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి నియోజకవర్గం పరిధి లోని ఎన్డీఏ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు భారీగా చేరుకొని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఘన స్వాగతం పలికినట్లు మోషే మీడియాకు తెలియజేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసిన వారిలో కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శులు దువ్వూరి రమేష్ చంద్ర , గౌడపేరు ప్రసాద్ రావు , ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ , కట్టా శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## కావలిని కనకపట్టణం చేయడమే ధ్యేయం
## కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి



కావలి: (శుభోదయం న్యూస్) : కావలినికనకపట్టణంచేయడమే ధ్యేయమని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి పట్టణం రామిరెడ్డితోటలో



నిర్వహించినరెడ్డిసంక్షేమసంఘం ఆత్మీయసమ్మేళనంకార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసినశాసనసభ్యునికి సంక్షేమసంగంనాయకులు ఘన స్వాగతంపలికారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూతానుకూడా రైతుబిడ్డగాజన్మించి అంచలంచెలుగాఎదిగానని, సామాన్యరైతులకష్టాలు, సాధారణప్రజలబాధలుతనకు తెలుసన్నారు. కావలినిఅభివృద్ధి చేయడమేధ్యేయమని కులాలను రాజకీయాలకుఆపాదించవద్దని తెలిపారు. ప్రతిఒక్కరూఆర్థికంగా ఎదిగేందుకుఒకరికొకరు చేయూతనివ్వాలనికోరారు.

## ఎమ్మెల్యే ఇంట సందడి చేసిన జబర్దస్త్ నటులు



కావలి: (శుభోదయం న్యూస్) : కావలిఎమ్మెల్యే దగుమాటివెంకట క్రిష్ణారెడ్డిఇంట జబర్దస్త్ నటులు ఆదివారంసందడిచేశారు. కావలిరామిరెడ్డితోటలోనిర్వహించినరెడ్డి సంక్షేమసంఘంకార్యక్రమంలో పాల్గొనటానికివిచ్చేసినవారు ఎమ్మెల్యేనుమర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేతోకాసేపు ముచ్చటించారు. అనంతరం ఆయనతోకలిసిఅల్పాహారవిందు చేశారు. ఈకార్యక్రమంలోహైపర్ ఆది, రైజింగ్ రాజు, బుల్లెట్ భాస్కర్, నరేష్, దొరబాబు, శాంతి, తదితరులుపాల్గొన్నారు.

## : అక్రమ కట్టడాలను అడ్డుకున్న వీఆర్వో రజిని




సిద్ధవటం మండల రిపోర్టర్ జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్): మండలంలోని పెద్దపల్లి రెవెన్యూ మాధవరం గ్రామం కడప చెన్నై జాతీయ రహదారి గ్రామ సచివాలయం -2 ప్రక్కన ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 864/7 అక్రమంగా గృహ నిర్మాణం, కట్టడాలు పనులు చేస్తుండగా రెవిన్యూ సిబ్బంది అడ్డుకున్నారు ఈ సందర్భంగా వీఆర్వో రజిని ఆదివారం మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంల ఎటువంటి కట్టడాలు కట్టకూడదని గత కొద్దిరోజులు కిందట పనులు చేస్తూ ఉండగా నిలుపుదల చేశామని,ప్రభుత్వ కార్యాలయాలుసెలవు దినములో పనులు చేస్తున్నట్లు గ్రామస్తుల నుండి ఫిర్యాదు రావడంతో అడ్డుకున్నామని నిర్మాణం చేపడుతున్న గృహ నిర్వాహనికి సంబంధిత పత్రాలు తీసుకొని మండల తాసిల్దార్ కార్యాలయానికి తీసుకురమ్మని ఆదేశించామని నిర్మాణ పనులు నిలుపు దళ చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏ వెంకటసుబ్బయ్య,వెంకటపతి పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- జరుగుమల్లి కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయ భూమి పూజ కార్యక్రమంలో ఆదివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి రాష్ట్ర మరీ బోర్డు చైర్మన్ దామచర్ల



సత్య పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ బెల్లం సత్యనారాయణ నాయకులు దగ్గుబాటి శంకర్ రెడ్డి మారం రామిరెడ్డి మారం రమణారెడ్డి సుబ్బారెడ్డి తదితరులు మరియు పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## తల్లిదండ్రుల - ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): విజయనగరం జిల్లా మెరక ముడుదాం మండలం పతివాడపేట గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు




విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా విద్యార్థుల తల్లులతో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర రావు ఎస్ఎంసి చైర్మన్ పైడిరాజు సభ్యులు తోట సూర్యనారాయణ పతివాడ అప్పలనాయుడు శ్వాస సేవ సంఘం కార్యదర్శి పతివాడ అప్పలనాయుడు (పండు)జ్యోతి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల స్కాలర్షిప్ కులెక్చరర్ గోపి విరాళం




విజయవాడ, (శుభోదయం న్యూస్): ఈరోజు లెక్చరర్ గోపిని విజయవాడలోని తన కార్యాలయంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %ఒ% తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ కలవడం జరిగింది.ఈ సందర్భంగా లెక్చరర్ గోపి పేద రజక విద్యార్థుల కోసం తన ఒక నెల వేతనం ను పేద విద్యార్థులకు స్కాలర్షిప్ గా అందించాలని రూ.లక్ష రూపాయల చెక్కును ఇవ్వడం జరిగింది. లెక్చరర్ గోపి మాట్లాడుతూ ఈ నిధులను ప్రతిభ గల పేద విద్యార్థులకు స్కాలర్షిప్ రూపంలో అందించనున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో కౌలూరి శ్రీనివాసులు, కాశిరావు,కాశయ్య, బస్వరాజ్, యాదగిరి,రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆదానితో జగన్ చేసుకున్న సోలార్ ఒప్పందాన్ని చంద్రబాబు రద్దు చేసుకోవాలి : మారుతి వరప్రసాదరావు



మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ -వేల్పుల చిన్న గురవయ్య,(శుభోదయం న్యూస్): గత ప్రభుత్వంలో ఆదానితో జగన్ చేసుకున్న సోలార్ పవర్ ఒప్పం దాన్ని సీఎం చంద్రబాబు వెంటనే రద్దు చేసుకోవాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాదరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కొమెర వీరాస్వామి భవన్ లో రెంటచింతల కార్యదర్శి కేతవత్ రంగనాయకులు అధ్యక్షతన ఆదివారం జరిగిన ఏరియా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వరప్రసాదరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఆదాని తో చేసుకున్న సోలార్ ఒప్పందాన్ని నేటి సీఎం చంద్రబాబు అప్పుడు వ్యతిరేకించాడన్నారు. కానీ అధికారం చేపట్టాక ఒప్పందాన్ని ఎందుకు రద్దు చేసుకోవడం లేదో సమాధానం చెప్పాలన్నారు. సోలార్ విద్యుత్ యూనిట్ కు గుజరాత్ రాష్ట్రానికి రూ.1.99ల కైతే, ఆంధ్ర రాష్ట్రానికి రూ.2.45 ల చొప్పున ఒప్పందానికి కూర్చుని 1750 కోట్ల రూపాయలు జగన్ లంచం తీసుకోవడం దుర్మార్గం అన్నారు. దీంతో 15 వేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడిందని మండిపడ్డారు. అంతా తెలిసినా చంద్రబాబు ఆదానిపై నోరు మెదపకపోవడం లో అర్థం లేదన్నారు. ప్రధాని మోడీకి ఆదాని దత్తపుత్రుడని భయపడి చంద్రబాబు మాట్లాడటం లేదన్నారు. ప్రజలపై అదనపు భారాన్ని మోపుతున్నాడంటూ జగన్ ను విమర్శించిన చంద్రబాబు ఇప్పుడు విద్యుత్ చార్జీలతో సహా అన్ని రకాల చార్జీలు ప్రజలపై మోపడంపై సమాధానం చెప్పాలన్నారు. అదేవిధంగా స్మార్ట్ మీటర్ల పై నాడు వ్యతిరేకించిన చంద్రబాబు ఇప్పుడు అంగీకరించడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇసుక, విద్యుత్, నిత్యవసర ధరలను నియంత్రించడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందన్నారు. పేద ప్రజలకు ఇంటి స్థలాలపై పట్టణాలలో 2, గ్రామాలలో 3 సెంట్లు ఇస్తామన్న హామీని వెంటనే నిలబెట్టుకోవాలన్నారు. అంతేకాకుండా గృహ నిర్మాణాలకు రు.5 లక్షల వరకు రుణాన్నం దించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సిపిఐ గ్రామస్థాయిలో బలోపేతానికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాచర్ల, కారంపూడి సెక్రటరీలు మిద్దెపోగు బాబురావు, షేక్ సైదా, ఏఐవైఎఫ్ నాయకులు నర్రా రంగస్వామి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాలల మహా గర్జన సభను జయప్రదం చేయండి!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- ఈనెల 15న గుంటూరులో జరుగు మాలల మహాగర్జన సభను జయప్రదం చేయాలని మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు ఆదివారం తెలిపారు. ఈ క్రమంలో స్థానిక అంబేద్కర్ పార్క్ ఆవరణంలో సభకు సంబంధించిన కరపత్రాలను గోడపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంశీ శ్రీకాంత్ రాజు క్రాంతి తదితరులు పాల్గొనడం జరిగింది.

## 10వ తేదీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి డాక్టర్ తాడివలస దేవరాజు



చీరాల, (శుభోదయం న్యూస్):తెల్ల కార్డు ఉన్నవారికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలను చీరాలలో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ నందు వినియోగించుకోవాలని , ప్రస్తుతం ఒక్క రోజులోనే ఆపరేషన్ చేయడానికి కావలసిన పర్మిషన్ ట్రస్ట్ నుండి వస్తున్నదని, 10వ తేదీ మంగళవారం జరుగు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని



తెలిపారు మేనేజింగ్ డైరెక్టర్డాక్టర్ తాడివలస దేవరాజు.శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో నిర్వహించిన డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలపై అవగాహన సదస్సు మరియు 10 వ తేదీ మంగళవారం శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో జరుగు ఉచిత వైద్య శిబిరం గురించి తెలియజేశారు.డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జి.నవీన్ ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ దివ్య ,జనరల్ సర్జన్ డాక్టర్ గావిని లక్ష్మీనారాయణ, యూరాలజిస్ట్ డాక్టర్ కృష్ణారావు ,కంటి వైద్య నిపుణులు డాక్టర్ కుమార్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొంటారు అని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల ఎముకల ఆపరేషన్ లు, జనరల్ మరియు లాప్రోస్కోపి ఆపరేషన్ లు ,కిడ్నీ రాళ్ల ఆపరేషన్ లు, చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్ లు, కంటి శుక్లాల ఆపరేషన్లు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా చేస్తున్నాము అని తెలియజేశారు. ఎన్టీఆర్ వైద్య సేవలను బాపట్ల ,పర్చూరు, చీరాల నియోజకవర్గ ప్రజలందరూ కూడా వినియోగించుకోవాలని తెలిపారు.

## మాచర్లలో ఏపీటీఎఫ్(1938) కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి..

### ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలి: చిరంజీవి




మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్-వేల్పుల చిన్న గురవయ్య,(శుభోదయం న్యూస్): ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన రూ :21 వేల కోట్ల పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో ఈ నెల 21,22 తేదీల్లో అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి హెచ్చరించారు.ఆదివారం ఏపీటీఎఫ్ (1938) ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత



పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యమ శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి,ఐడియా,చీఫ్ ప్యాట్రన్ కె.సుబ్బారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మినిమం టైం స్కేల్ తో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వం బోధ నేతర పనులైన యాప్ ల భారం, తగ్గించాలని, ఐ. అర్ ( ఇంటీరియర్యం రిలీఫ్ ),డిఏ లను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.పాఠశాల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న జీవో నెంబర్ 117 ను రద్దుచేసి తిరిగి పూర్వ పద్ధతిలోనే పాఠశాలలను కొనసాగించాలన్నారు. అనంతరం శ్రీశైలం రోడ్డులో నూతనంగా ప్రారంభించిన ఏపీటీఎఫ్ 1938 కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సంపత్ బాబు, అసోసియేట్ అధ్యక్షులు కొమ్ము కిషోర్,మాచర్ల వెల్దుర్తి,దుర్గి మండల శాఖల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అల్లి సునీల్ కుమార్, పోతురాజు,సుధాకర్,మధుబాబు, నాగేశ్వరరావు శ్రీనివాసరావు, మరిదాసు, పల్నాటి శ్రీను,యోహాను, మోహన్ రావు,స్వరూపారాణి,విజయలక్ష్మీ,పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇద్దరు స్త్రీల ప్రాణాలను కాపాడిన రూరల్ ఎస్సై నారాయణ



మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ - వేల్పుల చిన్న గురవయ్య, (శుభోదయం న్యూస్): పోలీసులు అందించిన సమాచారం మేరకు ఆదివారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో మాచర్ల రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని కంభంపాడు గ్రామ శివారు ఎన్ ఎస్ పి కెనాల్ వద్ద ఇద్దరు ఆడ మనషులు సూసైడ్ చేసుకోవడానికి ప్రయత్నించినట్లు, మాచర్ల రూరల్ పోలీసు వారికి 100 డయల్ కాల్ ద్వారా సమాచారం అందగా వెంటనే స్పందించిన మాచర్ల రూరల్ పోలీసు స్టేషన్ ఎస్సై నారాయణ వారి సిబ్బంది తో కలసి సంఘటనా స్థలానికి వెళ్ళి, అక్కడ నివసిస్తున్న గ్రామస్తుల సహాయంతో సదరు ఇద్దరు ఆడ మనుషులను కాపాడి, వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, వారిని పోలీసు స్టేషన్ కు తీసుకురావడం జరిగింది. అనంతరం వారి బందువులకు సమాచారం అందించి, ఇద్దరు స్త్రీలు తోట మంగమ్మ, అనురాధ లను వారి బందువులకు అప్పగించడమైనది.

## అంగన్వాడీ ఖాళీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి : సిడిపిఓ సరళ

మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ - వేల్పుల చిన్న గురవయ్య, (శుభోదయం న్యూస్): మాచర్ల ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి ఖాళీ పోస్టులకు దరఖాస్తులు కోరనున్నట్లు సిడిపిఓ సరళ తెలిపారు. శుక్రవారం సిడిపిఓ తమ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని 9 అంగన్వాడీ కార్యకర్తలు, 1 మినీ కార్యకర్త, 17 సహాయకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ పోస్ట్ కు అభ్యర్థుల అర్హతలు స్థానికురాలితోపాటు వివాహిత మహిళై ఉండి, 1-7-2024 నాటికి 21 నుంచి 35 మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత కలిగిన వారే అర్హులవుతారన్నారు. దరఖాస్తులకు టెన్త్ మార్క్ లిస్ట్, ఆధార్ కార్డ్, 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు కుల ధ్రువీకరణ పత్రాన్ని కూడా జత చేయాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తుకు గడువు ఈ నెల 18తో ముగియనున్నట్లు ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు మాచర్ల ఐసిడిఎస్ కార్యాలయం లేదా సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

## కులాన్ని దూషించిన వెంకట్రామయ్య, యేసురాజు లను వెంటనే అరెస్ట్ చేయాలి: ప్రజాసంఘాల డిమాండ్



మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ -వేల్పుల చిన్న గురవయ్య, (శుభోదయం న్యూస్): మాదిగ కులాన్ని దూషించిన మాచర్ల మండలం తాళ్ళపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఆవుల వెంకట్రామయ్య, సర్వేయర్ కేశబోయిన యేసురాజులను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం ఎమ్మార్పీఎస్ మాచర్ల నియోజకవర్గ స్థాయి సమావేశం స్థానిక ఫెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో జరిగింది. సమావేశంలో నియోజకవర్గ స్థాయి నాయకులు సమావేశమైనారు ఈ సమావేశంలో గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీలు త్వరగా పూర్తి చేయాలని, అలాగే మాచర్ల నియోజకవర్గ పరిధిలోని మాచర్ల రూరల్ మండలం తాళ్ళపల్లి గ్రామ సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శి ఆవుల వెంకట్రామయ్య, విలేజ్ సర్వేయర్ కేశబోయిన యేసురాజులు ఇద్దరు బీసి వర్గానికి చెంది ఉండి వారి వ్యక్తి గత గొడవలలో మాదిగలను అవమాన పరిచే విధంగా మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వచ్చినవిషయం అందరికి తెలిసందేనన్నారు. ప్రభుత్వ ఉద్యోగులే అట్రాసిటీకి పాల్పడుతుంటే సామాన్య ప్రజలు ఇంకా ఏవిధంగా స్పందిస్తారు అనేది ఆలోచించల్సిన విషయమని ఇంకా ఇప్పటికి కొన్ని గ్రామాలలో కుల వివక్షత అనేది జరుగుతుంది అనటానికి ఇదే నిదర్శనమన్నారు. కనుక వీరిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే మాచర్ల నియోజకవర్గ పరిధిలోని రెంటచింతల మండలం లోని జెట్టిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ ఏజీఎం మల్లికార్జునరావు, ధర్మారెడ్డి లు కూడా మాదిగల పై గత వైసిపి నాయకుల అండ దండలతో ఎమ్మార్పీఎస్ నాయకులపై అక్రమంగా కేసు నమోదు చేయించి,మీరు క్షమాపణ కోరుచునట్లు లెటర్ ద్వారా రాయమని బెదిరించి అవమానించారని అప్పుడు పిర్యాదు చేసిన్నప్పటికి పోలీస్ వారు ఎటువంటి చర్య తీసుకోలేదని,అదే విషయమై కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పిర్యాదు చేస్తే ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని,ఇప్పటికైనా సదరు వ్యక్తుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తామన్నారు.ఈ సమావేశంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు కందుల రమేష్, మాచర్ల నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డిపర్తి శ్రీనివాసరావు గెరా చిన్న మల్లయ్య మాదిగ సీనియర్ నాయకుడు మాచర్ల రూబెన్ మాదిగ కారంపూడి మండల అధ్యక్షుడు తాళ్లూరి జీవరత్నం మాదిగ, తాళ్లూరి యాకోబు మాదిగ సీనియర్ నాయకులు ఊరే మార్క్ మాదిగ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు



వలిగొండ మండల రిపోర్టర్ - వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివారం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ చైర్మన్ సుల్తానా యాదగిరి చేతుల మీదుగా,రాష్ట్ర కార్యదర్శిగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా సంగిశెట్టి క్రిష్టఫర్.ను రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మంతి రమేష్ ను వలిగొండ మండల అధ్యక్షులుగా గాజుల యాదగిరిని అలాగే మహిళా కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా పిట్టల విజయలక్ష్మి యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా చేర్యాల సుగుణమ్మను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుల్తానా యాదగిరి వైస్ చైర్మన్ బత్తుల సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను ఝార?ండ్ రాష్ట్రంలో అమలు చేసినట్లుగానే గుర్తించినట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ల రాంరెడ్డి,కోశాధికారి చంద్రశేఖర్ ప్రసాద్, మంతి లింగయ్య.మాధవి, గంగ దారి సత్తయ్య పబ్బు లక్ష్మయ్య, నలబోల్ వెంకటేశం, జోగు యాదయ్య మొగిలిపాక నరసింహ, నకిరేకంటి నరసింహ, మరి మహేష్ కాడికల్లా లింగయ్య,తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల వేదిక,యాదగిరి బృందం,తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీగా బుగ్గ ఉదయ్



వలిగొండ మండల రిపోర్టర్ - వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన బుగ్గ ఉదయ్ గత రెండు నెలల కింద జరిగినటువంటి యువజన కాంగ్రెస్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ జనరల్ సెక్రెటరీగా గెలుపొందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా యువజన కాంగ్రెస్ లో వివిధ స్థాయిలో పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేశానన్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే సంక్షేమ పథకాలను, ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ప్రజలకు చేరే విధంగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని,రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు.తనకు ఈ అవకాశాన్ని కల్పించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే తనకు ఓటు వేసి గెలిపించిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా కంఠమహేశ్వర స్వామి బోనాలు



వలిగొండ మండల రిపోర్టర్ - వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదగిరి భువనగిరి జిల్లా మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో ఆదివారం శ్రీ కంఠ మహేశ్వరస్వామి బోనాల పండుగ ను గౌడ కులస్తులు భక్తిశ్రద్ధలతో, డప్పు చప్పులతో, శివసత్తుల నాట్యాలతో, ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు కంఠమహేశ్వర స్వామికి కొత్త కుండలో నైవేద్యం తయారుచేసి స్వామివారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు జువ్వగాని స్వామి గౌడ్,మార్క సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్, జువ్వగాని శ్రీనివాస్ గౌడ్,జువ్వగాని సుమన్ ,బందారపు అనిల్ ,జువ్వగాని భిక్షపతి ,జువ్వగాని లచ్చయ్య,బద్ధం నర్సింహాగౌడ్,జువ్వగాని మల్లయ్య గౌడ్,బందారపు నగేష్ ,జువ్వగాని నర్సింహా,జువ్వగాని శ్రీహరి,జువ్వగాని నరేష్ ,బందారపు హరిబాబు,జువ్వగాని రాములు జువ్వాగాని స్వామి,దంతూరి శంకరయ్య,కమ్మంపాటి రమేష్ ,నల్లమాస దయాకర్ ,నల్లమాస ధనుంజయ, మాధ చంద్రయ్య,దంతూరి నర్సింహా,దంతూరి రమేష్ బంధారపు నవీన్ గౌడ్,శ్రీకాంత్ బద్ధం శివ,కమ్మంపాటి శివ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మామిడి సత్తిరెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ - వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పదిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన జడిగే సర్వయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి పరామర్శించి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బాధిత కుటుంబానికి 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్,యూత్ అధ్యక్షులు మొగిలిపాక రాంబాబు,కార్యదర్శి చెన్నారం మహేష్ , మాజీ అధ్యక్షులు మర్ల మల్లేష్,గ్రామ పెద్దలు ముద్దసాని నర్సింహా రెడ్డి,జక్కనారసింహారెడ్డి,జడిగే నర్సింహా, జక్కుల ముత్యాలు, జక్కుల ఐలయ్య, జక్కుల మల్లేష్,జడిగే ముత్యాలు,జడిగే మల్లయ్య,సింగం లచ్చయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## జనసేన పార్టీ రామగుండం నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) : జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి , ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి ఆర్ కె సాగర్ గారి సూచనల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రావుల మధు గారి ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గం జనసేన ముఖ్య



నాయకుల సమావేశం గోదావరిఖని లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి వివిధ పార్టీ నాయకులని జనసేన లోకి ఆహ్వానించేందుకు రామగుండం నియోజకవర్గం ప్రముఖ వ్యాపారవేత్త , రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పోరేటర్, మంచికట్ల ఫౌండేషన్ వ్యేవస్థాపకులు , 2023వ సంవత్సరం శాసనసభ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంచికట్ల దయాకర్ గారిని జనసేన పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంచికట్ల దయాకర్ గారు మాట్లాడుతూ తను చిరంజీవి గారికి వీరబిమానిని , గతం లో ప్రజారాజ్యం లో పని చేసిన అనంతరం ఇండిపెండెంట్ అభ్యర్థిగా కార్పొరేటర్ గా పోటీ చేసి గెలిచి బిఆర్ఎస్ పార్టీ లోకి వెళ్లిన, ప్రస్తుతం జనసేన అధ్యక్షులు అంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి పాలన విధానం , ప్రజల కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలు తనను ఆకర్షించాయి అందుకు తను కూడా అదే బాటలో నడవాలని అనుకొని ఇటీవల కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ లో ఆర్ కె సాగర్ గారిని కలిసి చర్చించడం జరిగింది. ఈ రోజు ముఖ్యలను కలవడం సంతోషంగా ఉంది అని త్వరలో ఆర్ కె సాగర్ గారి ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ గారి సమక్షంలో జనసేన పార్టీ లో చేరుతానని చెప్పారు అనంతరం రామగుండం లో జనసైనికుల సమావేశం ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కోసం, ప్రజా సమస్యల పైన పోరాటం చేద్దాం అని చెప్పారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం ముఖ్య నాయకలు మంథని శ్రవణ్ , బూస శ్రీనివాస్ ,రాజశేఖర్, తీగుట్ల నరేష్ , తిరుపతి , రవీందర్ , మంగా , అనురాజ్, మేకల సంతోష్, పవన్ రెడ్డి , బండారి సంతోష్ , ఆశ్రీత్ , మనొజ్ , అజయ్ , సాయి , సత్యనారాయణ, చిరంజీవి , నాగేందర్ ,కుమార్ , సాయి కుమార్ , సాగర్, నవీన్, రవి , అనిల్ , శేఖర్ , శ్రీకాంత్ జనసైనికులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ చేతుల మీదుగా నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

### ఆన్ పాసివ్ సభ్యుల ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్ రిపోర్టర్–సురేష్,(శుభోదయం న్యూస్): స్థానిక బస్టాండ్ కాలనీలో నివసిస్తూ ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్న రాజనర్సు అనే ఆటో డ్రైవర్ సుమారు ఐదు నెలల క్రితం పక్షవాతం రావడంతో వారి కుటుంబం రోడ్డున పడింది సభ్యులు ఆధ్వర్యంలో 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ %ూచీూూూ×ఎజు% సభ్యులు 15 వేల రూపాయలు మనాలి ఠాగూర్ వారి చేతుల మీదుగా రాజనర్స్ కు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వేముల మహేందర్ రాదండి బాలయ్య కాసెట్టి ప్రభాకర్ శ్రవణ్ కుమార్ గంటి శంకరయ్య విగ్నేష్ యూట్యూబ్ ప్రశాంత్ రాజు గౌతం చంద్రమౌళి ప్రభుదాస్ సభ్యులు పాల్గొన్నారు.

## భగవాన్ బుద్ధ జాతీయ అవార్డు అందుకున్న దుర్గం నగేష్



రామగుండం మండలం రిపోర్టర్–తిరుపతి,(శుభోదయం న్యూస్): కుల, మత, వర్గ భేదం లేకుండా ప్రతి ఒక్కరూ మానవత్వంతో, విలువలతో జీవించాలని భగవాన్ బుద్ధుడు చూపిన మార్గంలో నడుస్తూ అంబేద్కరిజాన్ని, బుద్ధిజాన్ని వ్యాప్తి చేస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాల కనుగుణగా సమాజంలోని అణగారిన వర్గాలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని అవిశ్రాంతంగా కృషి చేస్తున్న సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ ను గుర్తించి భారతీయ దళిత సాహిత్య అకాడమీ భగవాన్ బుద్ధ జాతీయ అవార్డును ప్రదానం చేసింది. ఈ మేరకు శుక్రవారం దేశ రాజధాని న్యూఢిల్లీలోని పంచశీల ఆశ్రమంలో జరిగిన 40 వ జాతీయ



దళిత సాహిత్య సమ్మేళనం కార్యక్రమంలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు సుమనాక్షర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను లు నగేష్ కు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంఘిక సేవా రంగంలో దుర్గం నగేష్ చేసిన నిస్వార్థ సేవ, ప్రజా జీవితంలో చేసిన అత్యుత్తమ ప్రతిభకు గానూ ఈ గౌరవనీయమైన అవార్డును అందజేసినట్టు తెలిపారు. సామాజిక సేవలో పాల్గొనడంతో పాటు చేపట్టిన పనిని పూర్తిగా సాధించే వరకు ఆగకుండా ఉండటం నగేష్ ప్రత్యేకత అని అన్నారు. అందరికీ సమాన అవకాశాలు ఉండేలా, ప్రజల మధ్య ఎలాంటి పక్షపాతం, వివక్ష లేని దేశంగా భారత్‌ను తీర్చిదిద్దడంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కలను సాకారం చేసేందుకు భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఎప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. అవార్డు అందుకున్న దుర్గం నగేష్ ఉద్యోగానికిలోనై తన సేవలను గుర్తించి భగవాన్ బుద్ధ నేషనల్ ఫెలోషిప్ అవార్డును ప్రధానం చేసిన జాతీయ అధ్యక్షులు ఎస్పీ సుమనాక్షర్, రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను లకు కృతజ్ఞతలు తెలిపారు. తన జీవితపు ఏకైక లక్ష్యమైన బాబా సాహెబ్ అంబేద్కర్ కోరుకున్న సమ సమాజ నిర్మాణం కోసం, నిరుపేదల మనుగడ కోసం, భారత రాజ్యాంగ రక్షణకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మరింత మద్దతు అవసరమని కోరారు. సమాజానికి జరుగుతున్న అన్యాయాన్ని పారద్రోలేందుకు మరింత పట్టుదలతో కృషి చేస్తానని అవార్డు స్వీకరణతో తనపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు.

## హలో బీసీ చలో ఢిల్లీ బ్రోచర్ని ఆవిష్కరించిన చైర్పర్సన్: కాపు



భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 8:( శుభోదయం న్యూస్) : చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ సాధన కోసం ఈనెల 16,17,18 తేదీల్లో చలో ఢిల్లీ బ్రోచర్ని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి చేతుల మీదుగా ఆవిష్కరించిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొన్నం ఉపేందర్ నాయుడు ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు రావాల్సిన వాటా విద్య ఉపాధిలో బీసీల రిజర్వేషన్ అలాగే భారతదేశం అంతటా కులగనన జరిగితే మన బీసీల జనాభా ఎంత అనేది రాజ్యాంగ ప్రకారం తెలుస్తుంది కాబట్టి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో బీసీలంతా ఒకతాటిపై వచ్చి 'హలోబీసీ చలో ఢిల్లీ" జంతర్ మంతర్ వద్ద ధర్నాను జయప్రదం చేయవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో టి జి బి కే ఎస్ కాపు కృష్ణ, బీసీ జర్నలిస్టులు చీమకుర్తి రామకృష్ణ, అఫ్జల్ పఠాన్, తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కల నెరవేర్చిన రామగుండం ఎమ్మెల్యే

### గోదావరిఖని నిరుపేద కుటుంబాలకు రెండు పడకల గదుల ఇండ్లు పంపిణీ

### గూడు లేని నిరుపేద కుటుంబలకు డబల్ బెడ్రూం అందజేసిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్



రామగుండం మండలం రిపోర్టర్–తిరుపతి,(శుభోదయం న్యూస్) : రామగుండం నియోజకవర్గంలో గోదావరిఖని నీరు పేద కుటుంబాలకు లక్కీడ్రా నిర్వహించి పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూప్రజాపాలనలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధితో , ఎక్కడ రాజీ పడకుండా పనిచేస్తున్న ప్రభుత్వం మన ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీ లను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం లో అనేక సంక్షేమ కార్యక్రమాలు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా రామగుండం నియోజకవర్గంలో గోదావరిఖని ప్రాంతంలో ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం కోసం , వారి సొంత ఇంటి కళ నెరవేర్చడం కోసం, అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ లను చాలా పారదర్శకంగా లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే గారు తెలియజేసారు.పాలకుర్తి అభివృద్ధి పనులు ప్రారంభం అయినట్లు పేర్కొన్నారు. వీటితో పాటు నర్సింగ్ కళాశాల, బండల వాగు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి నట్లు తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాల దృష్ట్యా సింగరేణి, జెన్ కో అన్ని అమలు చేస్తున్నాం. తెలంగాణ ప్రజలకు చేయూత ఇవ్వాలని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా కలిపించినలి ఘనత కాంగ్రెస్ పార్టీది.గృహ జ్యోతి ప్రతి కుటుంబంలో



రైతుల కోసం పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొచ్చి రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని రాజ్ ఠాకూర్ గారు దృఢ సంకల్పంతో ఉన్నారు. రామగుండం నియోజకవర్గం లో ఎన్. టి. పి. ల నిర్మాణాలకు 100 కోట్లు, పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రోడ్ల నిర్మాణానికి 100 కోట్లు, డి ఎం ఎస్ టి నిధుల ద్వారా 20 కోట్లు ఈజీఎస్ ద్వారా నాలుగు కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు.పదివేల కోట్లతో జెన్ కో విద్యుత్ ప్లాంటును నిర్మించా తలపెట్టమన్నారు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.అంతర్గం పాలకుర్తి మండలంలో ఉన్న గ్రామాలలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తుల కోసం 15 కోట్లు మంజూరు అయ్యాయాన్ని తెలిపారు.రామగుండం మెడికల్ కళాశాలకు 140 కోట్లు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 360 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు. ఎద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో గడిచిన ఏడాది కాలంలో 280 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలిపారు. ఎమ్మెల్యే గా ఎన్నికై ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా గోదావరిఖని లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజక వర్గంలో ఎస్.టీ.పీ ల నిర్మాణాలకు 100 కోట్లు, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రోడ్ల నిర్మాణానికి 100 కోట్లు, డి.ఎం.ఎఫ్.టీ నిధుల ద్వారా 20 కోట్లు, ఈ.జి.ఎస్ ద్వారా 4 కోట్ల సంయుక్తంగా 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రం, ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 2400 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభించ నున్నామని అన్నారు. రామగుండం మెడికల్ కళాశాలకు 140 కోట్లు, పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 360 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రాజీవ్ రహదారి పై సర్వీస్ రోడ్ల నిర్మాణం పూర్తి కాలేదని ఆరోపించారు. సింగరేణి నుండి రావల్సిన డి.ఎం.ఎఫ్.టీ నిధులను సిద్దిపేట, సిరిసిల్లకు తరలించారని అన్నారు. స్థానిక పరిశ్రమల నుంచి వచ్చే నిధులతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు అలాగే రామగుండంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి, అండర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి 60 కోట్లతో ప్రతిపాదనలు పెట్టామన్నారు. నియోజకవర్గంలోని రెండు మండలాలలో ఉన్న గ్రామాలలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తుల కోసం 15 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకు వస్తామన్నారు అవినీతి అధికారుల విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని అన్నారు అంతే కాకుండా పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి, ప్రభుత్వ సహకారంతో 10వేల కోట్లతో జన్ కో విద్యుత్ ప్లాంటును నిర్మించ తలపెట్టామన్నారు. తద్వారా స్థానికంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని అన్నారు. రామగుండం ఎన్టీపీసీ లో 2,400 మెగావాట్ల అదనపు విద్యుత్ ప్లాంట్ ను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలు వెలుగులు నింపాలని, తెలంగాణ రాష్ట్రం లో ఏ ఒక్క ఇల్లు కూడా విద్యుత్ సరఫరా లేకుండా ఉండకూడదు అని 200 యూనిట్ల వరకు ప్రతి కుటుంబానికి ఉచితంగా విద్యుత్ అందజేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.మహాలక్ష్మి తెలంగాణ రాష్ట్రం లో ఉన్న ప్రతీ అక్క– చెల్లమ్మ లు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్న, ఉచితంగా బస్ సౌకర్యం కల్పించినది మీకు కనిపించడం లేదాయువ వికాసం యువ వికాసం పథకం ద్వారా ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ 4 వ తరగతి నుండి 12 వ తరగతి వరకు ప్రపంచంతో పోటీ పడుతూ అన్ని సౌకర్యాలతో నిర్మించడానికి శంకుస్థాపన చేస్తున్నాం అది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి, ప్రజా పాలన రైతు భరోసా ఎద్దు ఏడ్చిన ఎవసం, రైతు ఏడ్చినా రాజ్యం చరిత్రలో బాగుపడింది లేదు అందుకే రాష్ట్రం లో ఏ ఒక్క రైతు కట్లో కన్నీరు ఉండకూడదు అని దృఢ సంకల్పం తో కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో తనకు సాధ్యం కాని లక్ష రుణమాఫీ ని 9 నెలల కాలంలోనే 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేస్తున్న రైతు బంధువుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు. ఈ పంట కాలం నుండి వరి పంటకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో %వీ=హా% మరియు %=ణూ%, సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,డబల్ బెడ్రూం లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 38 వ డివిజన్ ఇందిరానగర్ లో 3 కోట్ల 76 లక్షల రూపాయలతో నాల పనులను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్





రామగుండం మండలం రిపోర్టర్–తిరుపతి,(శుభోదయం న్యూస్) రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న 38 వ డివిజన్ లో పైలట్ ప్రాజెక్టు గా మేజర్ నాల పనులు జరుగుతున్నా తీరును స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో కలిసి పనులను పరిశీలించి సంతృప్తి వ్యకపర్చిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం లో మార్పు మొదలైందని దాదాపు 25 సంవత్సరాలుగా ఈ పరిశ్రామిక ప్రాంతంలో ప్రజల మధ్యలోనే ఉన్నట్టు గత ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధిని నోచుకోలేదని గుర్తు చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు లేక చెత్తచెదరం కురుకుపోయి చెడు వ్యర్థాలతో దుర్వాసనతో ప్రజలు చాలా ఇబ్బందికి గురయ్యేవారని పేర్కొన్నారు.రోడ్ల నిర్మాణం వెడల్పు లైటింగ్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేయలేదని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు 500 కోట్ల రూపాయలు మంజూరు కాగా 200 వందల 80 కోట్ల వ్యాయామంతో టెండర్లు పూర్తయ్యాయి పనులు ప్రారంభమయ్యాన్ని తెలిపారు. మొదటి సంవత్సరకాలంలో నిధులు సమకూర్చి టెండర్లు పూర్తి చేసాం.ద్వితీయ సంవత్సరం ఆదర్శవంతంగా అద్భుతంగా నియోజకవర్గానికి పూర్వ వైభవంతో పాటు ఈ ప్రాంతంలో అనేక సదుపాయాలు విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి దేంగా పనిచేస్తున్న మాకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధిపై దృష్టి సరిస్తూ ముందుకు వెళ్తున్నామని ఆరోపణలు చేసే వారికి మేం చేస్తున్న అభివృద్ధి సమాధానం అంటూ పేర్కొన్నారు.రామగుండం ప్రజలు ఎన్నికల ముందు ఏదైతే మార్పు కావాలని కోరుకున్నారో ఆ మార్పును యేడాది పాలన లోనే సాదించుకున్నాం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడంలో నాకు సహకారాన్ని అందిస్తున్న నా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సబ్యులకు అదేవిధంగా నా వెంట నడుస్తూ నాకు చేదోడువాదోడుగా ఉంటున్న నా కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు.రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడానికి ప్రజలు ఇచ్చిన ప్రజలు మెచ్చిన పాలనను అందించడంలో శక్తి వంచన లేకుండా మీలో ఒక్కడిగా కలిసి రామగుండానికి పూర్వవైభవం తీసుకురావాడినికి మనం ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నాం. 25 సంవత్సరాలుగా గత పాలకులు చేయలేని అనేక కార్యక్రమాలు మనం గెలిచిన 6 నెలల్లో చేసి మార్పును రామగుండం ప్రజలకు చూపించిన ఘనత మీ అందరిది. మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొండతో దండిగా ఆదాయం!



ప్రణాళికాబద్ధంగా కష్టపడితే వ్యవసాయం సహా ఏ రంగంలోనైనా రాణించొచ్చు అంటున్నారు ప్రకాశం జిల్లా కంభం పట్టణానికి చెందిన యంజి బీఈడి కళాశాల కరస్పాండెంట్ గఫార్ అలిఖాన్ బీఈడీ కళాశాల పనులపై ఇతర ప్రాంతాలు వెళ్లి వచ్చే క్రమంలో తూర్పు గోదావరి జిల్లాలో పండ్ల తోటల్లో అంతర పంటలుగా కూరగాయలు సాగు చేస్తున్న పొలాలు కంటపడ్డాయి. ఆ పంటలను చూసిన తర్వాత వ్యవసాయంపై మక్కువ కలిగింది. అక్కడి రైతులతో మాట్లాడి వ్యవసాయం లాభదాయకంగా ఎలా చెయ్యాలో తెలుసుకున్నారు. కందులాపురం వద్ద తనకున్న 2.2 ఎకరాల భూమిలో రెండేళ్ళ క్రితం బత్తాయి మొక్కలు నాటారు. అందులో 12 రకాల అంతర పంటలు సాగు చేస్తూ సత్ఫలితాలు పొందుతున్నారు గఫార్. బత్తాయి తోట కాపునకు వచ్చే సరికి నాలుగేళ్ళ కాలం పడుతుంది. ఈలోగా అంతర పంటలు వేసుకొని సాగు లాభదాయకమని ప్రధాన అంతర పంటగా టొమాటోను ఫెన్సింగ్ పద్ధతిలో సాగు చేస్తూ మంచి దిగుబడి పొందుతున్నారు. బత్తాయి తోట చుట్టూ సుమారు 20 సెంట్లలో పందిళ్లు వేసి దొండ మొక్కలు నాటారు. 4 నెలలకే పంట చేతికి వస్తున్నది. ప్రస్తుతం మార్కెట్‌లో కేజీ దొండ రూ. 50 వరకు పలుకుతున్నది. ఇప్పటికే రూ. లక్షన్నరకు పైగా లాభం వచ్చిందని గఫార్ వివరించారు. దొండ పందిళ్ల కింద క్యాబేజీ, బీట్‌రూట్ సాగు చేస్తున్నారు. పొలం చుట్టూ వేసిన ఫెన్సింగ్‌కు సైతం సొరకాయ చెట్లను పాకించారు. సొర తీగలు కాయలనివ్వటంతో పాటు చీడపీడలను అడ్డుకునే జీవకంచెగా ఉపయోగ పడుతున్నాయన్నారు. కొత్తిమీర, కాకర, మెంతి, కాకర, మిరప, మునగ, కాలీఫ్లవర్, బీర ఇంకా తదితర అంతర పంటలు సాగు చేస్తున్నారు. రెండు ఎకరాల్లో 15 ట్రాక్టర్ల మాగిన పశువుల ఎరువుతో పాటు వర్మీ కం?ోస్టు, జీవామృతం, వేప పిండి, కానుగ పిండి, ఆముదం పిండి, జీవన ఎరువులను వినియోగిస్తున్నారు. బత్తాయిలో సాగు చేసే అంతర పంటలకు పెట్టుబడి తక్కువగానే ఉంటుంది. పందిళ్లు వేసి విత్తనాలు నాటితే చాలు దిగుబడినిస్తాయి. దొండలో వచ్చిన ఆదాయం బత్తాయితో పాటు ఇతర అన్ని పంటల పెట్టుబడికి సరి?ోతుందని గఫార్ స్వీయానుభవంగా చెబుతున్నారు. బీర, సొరకాయ, క్యాబేజీ, ఇతర కూరగాయల సాగు కూడా మంచి లాభదాయకమేనన్నారు. తక్కువ విస్తీర్ణంలో అంతర పంటలతో మేలు: రెండెకరాల లేత బత్తాయి తోటలో అంతర పంటలుగా కూరగాయలు సాగు చేస్తున్నాను. భూమిని ఖాళీగా వదలకుండా అంతర పంటలు వేశాం. తోటల్లో అంతర పంటలుగా కూరగాయ పంటలు సాగు చేసుకుంటే మంచి లాభాలు ఉంటాయని నా అనుభవంలో తెలుసుకున్నాను. అంతర పంటలకు పెట్టుబడి తక్కువే. శ్రమ అధికంగా ఉంటుంది. అందుకని రైతులు తక్కువ విస్తీర్ణంలో అంతర పంటలు వేసుకోవటం లాభదాయకం.

# ఎర్ర ఆకులతో అరటి చెట్టు.. ఎక్కడైనా చూశారా

## కొత్త పంట




ఎర్ర అరటి పండు మనకు అక్కడక్కడా కనిపిస్తుంది. అయితే, ఎర్ర ఆకులతో కూడిన అరటి చెట్టు అరుదనే చెప్పాలి. దీని ఆకు మాదిరిగానే కాయ కూడా ఎర్రగానే ఉంటుంది. కర్ణాటకలోని సిర్సికి చెందిన రైతు ప్రసాద్ కృష్ణ హెగ్డే ఈ అరుదైన అరటి వంగడాన్ని సంరక్షిస్తున్నారు. దీనితో పాటు ఆయన మరో 80 అరటి రకాలను తన పొలంలో పెంచుతూ అరటి పంటల్లో వైవిధ్యాన్ని కాపాడుతున్నారు. ప్లాస్టిక్ బనానా అనే మరో రకం కూడా ఈయన దగ్గర ఉంది. దీని ఆకులను భోజనం చేయటానికి వాడతారట. మైసూరులో ఇటీవల 3 రోజుల పాటు సహజ సమృద్ధ, అక్షయకల్ప ఆర్గానిక్స్ ఆధ్వర్యంలో జరిగిన 'అరటి పండుగ' సందర్భంగా ప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. 550 అరటి రకాలను సంరక్షిస్తున్న కేరళకు చెందిన వినోద్ నాయర్ 75 రకాల అరటి పండ్లను ఈ ఉత్సవంలో ప్రదర్శించటం మరో విశేషం. వినోద్ నాయర్‌తో పాటు 100 దేశీ అరటి రకాలను సంరక్షిస్తున్న తమిళనాడుకు చెందిన సెంథిల్ కుమార్‌ను సైతం ఘనంగా సత్కరించారు. ఆహార నిపుణురాలు, రచయిత్రి రత్న రాజయ్య అరటి పండుగలో మాట్లాడుతూ ఏదో ఒకే రకం అరటిని సాగు చేయటం ప్రమాదకరమని, ఏదైనా మొండి తెగులు సోకిందంటే మొత్తం ఆ అరటి రకమే అంతరించిపోతుందన్నారు. భవిష్యత్తు తరాల కోసం అరటి రకాల్లో జీవవైవిధ్యాన్ని మన తరం పరిరక్షించుకోవాలని పలుపునిచ్చారు.

### ఎర్ర అరటి జగత్‌ప్రసిద్ధం

సహజ సమృద్ధ ఎన్జీవో డైరెక్టర్ జి. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 'అరటి బంగారంతో సమానం. అరటి ప్రపంచం పెద్దది. వందలాది వంగడాలున్నాయి. మానవ జీవితంలో పుట్టుక దగ్గరి నుంచి చావు వరకు అనేక సందర్భాల్లో, ఆచార వ్యవహారాల్లో అరటి పండు సాంస్కృతిక అవసరం ఉంటుంది. ప్రతి రకం రుచి, రంగు, సైజు, చెట్టు ఎత్తులో వైవిధ్యభరితంగా ఉంటాయ'న్నారు. ప్రపంచవ్యాప్తంగా వెయ్యి అరటి రకాలున్నాయి. ఆఫ్రికన్ జంజిబార్ స్ప్రౌట్ లాంగ్ బనానా, ఇండోనేషియా జావా బ్లూ బనానా, హవాయికి చెందిన తెల్ల చారల అరటితో పాటు దక్షిణాసియాకు సంబంధించి ఎర్ర అరటి రకాలు జగత్‌ప్రసిద్ధి గాంచాయన్నారు. అరటికి భారతదేశం పుట్టిల్లు. ఇక్కడ ఎన్నో వందల రకాల అరటి వంగడాలు కనిపిస్తాయి. భింకెల్ అనే రకం అరటి చెట్టు ఎత్తయిన దూలం మాదిరిగా ఉంటుంది. కేరళకు చెందిన పొడవాటి రకం అరటి గెలకు వెయ్యి కాయలుంటాయి. ప్రపంచంలోకెల్లా ఇదే అతి పొడవైన అరటి రకం. కొడిగుడ్డు అంత చిన్న అరటి కాయ రకం కూడా ఉంది అన్నారు కృష్ణప్రసాద్. కర్ణాటకకు ప్రత్యేకమైన అరటి రకాలు ఉన్నాయన్నారు. వాణిజ్యపరంగా డిమాండ్ ఉన్న కావెండిష్ బ్రీడ్ల అరటి పంటలను సాగు చేయటం ప్రారంభమైన తర్వాత దేశీ వంగడాలు మరుగున పడిపోయాయంటున్నారు కృష్ణప్రసాద్. ఒకే రకం అరటి సాగు చేస్తే పనామా కుళ్లు తెగులు సోకే ముప్పు ఉందని చెబుతూ, ఈ తెగులు సోకిందంటే పంటంతా తుడిచిపెట్టుకుపోవటం ఖాయమన్నారు.

### కార్డమమ్, నెండ్ర ఆర్గానిక్ సాగుకు అనుకూలం

సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసిన అరటి పండ్లకు ఈ రోజుల్లో అధిక డిమాండ్ ఉందన్నారు కృష్ణప్రసాద్. సేంద్రియంగా సాగు చేయటం వల్ల భూమి కరువు బారిన పడకుండా ఉంటుంది. రసాయనాలకు ఖర్చుపెట్టే డబ్బు ఆదా అవుతుంది అన్నారాయన. కార్డమమ్, నేంద్ర అరటి రకాలు సేంద్రియ పద్ధతుల్లో సాగు చేయటానికి అనువైనవే కాక, మార్కెట్ డిమాండ్ రీత్యా కూడా ఇవి మేలైనవని దేశీ విత్తన నిపుణుడు కూడా అయన కృష్ణప్రసాద్ వివరించారు. అరటి సాళ్ల మధ్యన ముల్లంగి, ఆకుకూరలు, గుమ్మడి, బీన్స్, పసుపు, చిలగడదుంప పంటలను సాగు చేసుకోవచ్చని కృష్ణప్రసాద్ వివరించారు.

# కుమ్‌ఖాత్ పండు.. పోషక విలువలు మెండు



కుమ్‌ఖాత్ సిట్రస్ జాతి పండు. నారింజలాగే ఉంటుంది. కానీ, గుండ్రంగా కాకుండా కోడి గుడ్డు మాదిరిగా ఓవెల్ ఆకారంలో చిన్నగా (1-2 అంగుళాలు) ఉంటుంది. చైనా దీని పుట్టిల్లు. 500 ఏళ్ల క్రితం దీన్ని ఫార్చునెల్లా అని పిలిచేవారట. చైనీస్ భాషలో గామ్ (అంటే బంగారం), గ్వాత్ (టాంగెరిన్స్‌కు మరో పేరు) మాటల కలయిక వల్ల కుమ్‌ఖాత్ అనే పేరు ఈ పంటకు, పండుకు స్థిరపడింది. 400 ఏళ్ల క్రితమే ఈ పంట యూరప్‌కి, అమెరికాకు చేరింది. ఇది అతి చలిని, అతి వేడిని కూడా తట్టుకొని బతకగల విలక్షణ నారింజ జాతి పంట. దీన్ని తొక్క తీపిగా ఉంటుంది. దాంతో పాటుగా తినేయొచ్చు. కుమ్‌ఖాత్ పండ్లు వగర, పులుపు, కొద్దిగా తీపి కలగలిసిన రుచి కలిగి ఉంటుంది. కట్ చెయ్యాల్సిన అవసరం లేకుండా నోట్లో పెట్టుకొని తినెయ్యగలిగే ఈ పండ్లలో విటమిన్ సి, పీచు పదార్థం పుష్కలంగా ఉన్నాయి. ఐరన్, బి కాంప్లెక్స్ విటమిన్లు, మాంగనీసు, రాగి, కాల్షియం తదితర పోషకాలు కూడా ఉన్నాయి. కుమ్‌ఖాత్ పండులోని విత్తనాలు కూడా తినదగినవే. ఆరోగ్యదాయకమైన ఒమెగా -3 ఫ్యాటీ ఆసిడ్స్ వున్నాయి. నీటి శాతం కూడా ఎక్కువే. కుమ్‌ఖాత్ పండ్ల జాతిలో అనేక రకాలున్నాయి. జనాదరణ పొందిన రకాలు.. నగమి, మరుమి, మీవ. మురుమి, మీవ కుమ్‌ఖాత్ రకాల పండ్లు గుండ్రంగా ఉంటాయి. ఓవెల్ షేప్‌లో కొంచెం పుల్లగా ఉండే నగమి పండ్ల కన్నా తియ్యగా ఉంటాయి.

### తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్

నారింజ జాతి పండ్లలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారిలో ఈ పండ్లు బ్లడ్ గ్లూకోజ్‌ను పెంచవు. అతి తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌తో పాటు పుష్కలంగా యాంటీఆక్సిడెంట్లు ఉన్నందున కుమ్‌ఖాత్ పండ్లు షుగర్ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తాయి.

### అధిక పీచు

కుమ్‌ఖాత్ పండ్లలో పీచుతో కూడిన సంక్లిష్ట పిండిపదార్థాలుంటాయి. కాబట్టి, జీర్ణకోశంలో ఎక్కువ సేపు అరిగిపోకుండా ఉంటాయి. ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంటుంది. అందువల్ల బరువు పెరగకుండా ఉండేందుకు తోడ్పడుతుంది. దీనిలోని జీర్ణమయ్యే పీచుకు విరేచనాలను అరికట్టే గుణం ఉంది. ఇది జీర్ణకోశంలోని అదనపు నీటిని పీల్చుకొని, జెల్ మాదిరిగా ఏర్పడుతుంది. అందువల్ల, ఎక్కువ సార్లు విరేచనాలు అవుతూ ఉంటే గుప్పెడు కుమ్‌ఖాత్ పండ్లు నోట్లో వేసుకుంటే సరి.

### ఆరోగ్యదాయకమైన కొవ్వులు

కుమ్‌ఖాత్ పండ్లలో కొవ్వు చాలా తక్కువ. కాబట్టి, అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడేవారు వారి దినసరి ఆహారంలో కుమ్‌ఖాత్ పండ్లను చేర్చుకుంటే మంచిది. ఈ పండ్లలోని విత్తనాలను కూడా నమిలి తినాలి. ఈ విత్తనాల్లో ఒమెగా ఫాటీ ఆసిడ్లు ఉంటాయి కాబట్టి దేహంలో బాడ్ కొలెస్ట్రాల్ తగ్గి, గుడ్ కొలెస్ట్రాల్ పెరుగుతుంది.

### యాంటీఆక్సిడెంట్‌గా ఉపయోగం

కుమ్‌ఖాత్ పండ్లలో విటమిన్ ఎ, సి వంటి యాంటీఆక్సిడెంట్ విటమిన్లు ఉన్నాయి. ఫ్రీ రాడికల్స్ దేహంలో ఎక్కువైతే కణ నిర్మాణం దెబ్బతింటుంది. మన దేహంలో ఫ్రీ రాడికల్స్ కలిగించే ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను కుమ్‌ఖాత్ పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు తగ్గిస్తాయి.

### గుండె ఆరోగ్యానికి మేలు

కుమ్‌ఖాత్ పండ్లలోని విటమిన్ సి, పీచు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ వంటి పోషకాలు రక్తనాళాల్లో కొవ్వు పేరుకు పోయి గుండెపోటు రాకుండా చూస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలా అధిక రక్తపోటును అదుపులో ఉంచుతాయి. మొత్తంగా గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. ఎల్‌డిఎల్‌ను తగ్గించటం ద్వారా గుండె సమస్యల్ని నిరోధిస్తాయి.

### ఇన్‌ఫ్లమేషన్‌కు చెక్

కుమ్‌ఖాత్ పండ్లలో కీంప్‌ఫెరాల్, లుటియోలిన్, హెస్పెరిడిన్, క్యుఎర్సెటిన్, సి-గ్లైకోసైడ్ వంటి ఫ్లేవనాయిడ్లు ఉన్నాయి. సి-గ్లైకోసైడ్ దేహంలో వాపును నివారించే గుణం కలిగిఉన్నట్లు పరిశోధనల్లో తేలింది. రోగనిరోధక వ్యవస్థలో ఇన్‌ఫ్లమేటరీ రీయాక్షన్‌ను, ప్రమాదకరమైన ఫ్రీ రాడికల్స్ పుట్టుకను తగ్గించటంలో సి-గ్లైకోసైడ్ ఉపయోగపడుతుంది.

### యాంటీబాక్టీరియల్ ప్రభావం

కుమ్‌ఖాత్ పండు తొక్కలోని నూనెకు సూక్ష్మక్రిములను హరించే గుణం ఉందని పరిశోధనల్లో తేలింది. ఆహార పదార్థాలపై పెరిగే బూజు, సూక్ష్మజీవులను నిరోధించడానికి ఇది ఉపయోగపడుతుంది. తద్వారా ఆహార పదార్థాలు త్వరగా చెడిపోకుండా ఎక్కువ కాలం నిల్వ ఉంచేందుకు ఇది దోహదం చేస్తుంది.

### కేన్సర్‌నూ అరికడుతుంది

కుమ్‌ఖాత్ పండులో ఉండే అపిజెనిన్ అనే ఫ్లేవనాయిడ్ కేన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటుందని పరిశోధనల్లో తేలింది. అపిజెనిన్ కేన్సర్ కణాలను ఇతర ఆరోగ్యకరమైన కణాలకు సోకకుండా అరికట్టగలుగుతుందని భావిస్తున్నారు.

### ఊబకాయాన్ని తగ్గిస్తుంది

కుమ్‌ఖాత్ పండ్లలోని పోన్సిరిన్ అనే ఓ ఫ్లావనాయిడ్ ఊబకాయాన్ని తగ్గించటంలో కీలక పాత్ర పోషిస్తుంది. దేహం కొత్త కొవ్వు కణాలను తయారు చేసుకోకుండా అడ్డుకోవటం ద్వారా బరువు పెరగకుండా ఉండేందుకు పోన్సిరిన్ దోహదపడుతుందని ఒక అధ్యయనంలో వెల్లడైంది. దీనితో పాటు ఈ పండ్లలోని అధిక పీచుపదార్థం కడుపులో ఎక్కువ సేపు దన్నుగా ఉండటం వల్ల ఆకలి భావనను త్వరగా కలగనివ్వదు.

### కంటి చూపునకు మంచిది

కుమ్‌ఖాత్ పండ్లలో బీటా కరోటెన్ రూపంలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంది. ఈ పండ్లలో ఉన్న 11 కెరొటెనాయిడ్లలో ఇదొకటి. బీటీ కరోటెన్, జియాక్సాంతిన్, లుటీన్ వంటి కెరొటెనాయిడ్లు కంటి ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కంటి చూపు బాగుండాలంటే విటమిన్ ఎ తోడ్పాటుతో రోడోస్పిన్ ఉత్పత్తి అవుతుంది.

### మూడ్ డిజార్డర్లకూ...

వత్తిడి సమస్యలను, మూడ్ డిజార్డర్లను, నిద్ర సమస్యలను విటమిన్ సి ఆహారాలు అరికడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. వత్తిడి, కుంగుబాటు, ఆందోళనల తీవ్రతను తగ్గించటం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యాంటీడిప్రెసెంట్ మాదిరిగా కుమ్‌ఖాత్ పండ్లు పనిచేస్తాయి. ఆరోగ్యదాయకమైన నిద్రకు దోహదం చేస్తాయి. అయితే, అది ఏ విధంగా దోహదపడతాయో ఇంకా స్పష్టంగా తెలియదు.

### ఎముక పుష్టికి..

ఎముక పెరుగుదలలో విటమిన్ సి పాత్ర కీలకమైనది. విటమిన్ సి కొల్లజెన్ ఏర్పడటానికి దోహదపడుతుంది. కుమ్‌ఖాత్ పండ్లలో కాల్షియం, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. ఎముకలు పటుత్వాన్ని కోల్పోయే ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను విటమిన్ సి తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎముకల నుంచి కాల్షియంను హరించే యాసిడ్ ఫుడ్స్ ఎముక సమస్యల్ని పెంచుతాయి. కుమ్‌ఖాత్ పండ్లు ఆల్కలిన్ ఫ్రూట్స్ కాబట్టి ఆస్టియోపోరోసిన్‌కు దారితీయకుండా కాపాడుతాయని చెప్పొచ్చు.

### రోగనిరోధక శక్తి

కుమ్‌ఖాత్ పండ్లలోని బీటా-క్రిప్టోక్సాంతిన్, ఎల్-లైమోనెనె మన దేహంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని ఓ అధ్యయనం చెబుతోంది. సహజ సిద్ధమైన కిల్లర్ సెల్స్ కార్యకలాపాలను పెంపొందించటం ద్వారా దేహంలో మెటబాలిక్ స్ట్రెస్‌ను తగ్గించటంలో ఇవి ఉపయోపడతాయి.

# హెల్దీ సంచోక్స్ లాభాలు అన్నీ ఇన్నీ కావు!



సంచోక్స్.. ఎన్నో ఔషధ గుణాలున్న దుంప పంట. దీనికి మరో పేరు జెరూసలెం ఆర్టిచోక్ (హెలియాంతస్ ట్యూబరోసస్) అని దీనికి మరో పేరుంది. ఆస్టెరాసియా కుటుంబం. ఇది ఒకసారి నాటితే చాలా ఏళ్లపాటు పెరుగుతుంది. కానీ, పసుపు మాదిరిగా వార్షిక పంట మాదిరిగా కూడా పెంచుతుంటారు. ఉత్తర అమెరికా దీని పుట్టిల్లు. జెరూసలెం ఆర్టిచోక్ అనే పేరు ఉన్నప్పటికీ ఇది జెరూసలెంలో పుట్టిన పంట కాదు. ఆర్టిచోక్ అని ఉన్నప్పటికీ ఇది నిజమైన ఆర్టిచోక్ కాదు. వాడుకలో అలా పేర్లు వచ్చాయంతే. ఎటువంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా ఇది బతికేస్తుంది. పోషక విలువలు, చీడపీడలను బాగా తట్టుకునే స్వభావం ఉండటం వంటి గుణగణాల వల్ల మెడిటరేనియన్, ఆ పరిసర ప్రాంతాల్లో దీన్ని సాగు చేయటం ప్రారంభమైంది. ఇప్పుడు అమెరికా, కెనడా, బల్గేరియా, రష్యా సహా అనేక ఐరోపాదేశాల్లో ఇది సాగవుతోంది. మన దేశంలోనూ మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, అస్సాం, ఉత్తరప్రదేశ్‌తోపాటు ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోనూ అక్కడక్కడా సాగవుతున్నదని చెబుతున్నారు.

### సంచోక్స్ దుంపలు రకరకాల రంగులు..

సంచోక్స్ మొక్క చూడటానికి పొద్దు తిరుగుడు మొక్క మాదిరిగా ఉంటుంది. 5-8 అడుగుల ఎత్తు పెరుగుతుంది. దీని దుంప బంగాళదుంప మాదిరిగా తినటానికి అనువుగా కండగలిగి ఉంటుంది. సంచోక్స్ దుంపలు తెలుపు నుంచి పసుపు వరకు, ఎరుపు నుంచి నీలం వరకు అనేక రంగుల్లో ఉంటాయి. దుంప బరువు 80-120 గ్రాముల బరువు, 75 సెం.మీ. పొడవు ఉంటుంది. పూలు చిన్నగా పసుపు రంగులో ఉంటాయి. ఆకులపై నూగు ఉంటుంది. సంచోక్స్ మొక్క వేగంగా పెరుగుతుంది. అధిక దిగుబడినిచ్చే శక్తి దీనికి ఉంది. మంచును కూడా తట్టుకుంటుంది. ఎరువులు కొంచెం వేసినా చాలు, వేయకపోయినా పండుతుంది. కరువును తట్టుకుంటుంది. చౌడు నేలల్లోనూ పెరుగుతుంది. 4.4 నుంచి 8.6 పిహెచ్‌ను తట్టుకుంటుంది. ఉష్ణోగ్రత తక్కువున్నా ఎక్కువున్నా బతికి దిగుబడినిస్తుంది. ఇసుక దువ్వ నేలలు, సారంవతం కాని భూముల్లోనూ పెరుగుతుంది. 18-26 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రత దీనికి నప్పుతుంది. ఫిబ్రవరి - మార్చి లేదా సెప్టెంబర్ - అక్టోబర్‌లలో విత్తుకోవచ్చు. మొక్క వడపడిపోయిన తర్వాత విత్తిన 5 నెలలకు దుంపలు తవ్వుకోవచ్చు. జెరూసలెం ఆర్టిచోక్ దుంపలు హెక్టారుకు 15 నుంచి 40 టన్నుల దిగుబడి వస్తుంది. దుంపలపై పొర పల్చగా ఉంటుంది. కాబట్టి, జాగ్రత్తగా తవ్వితీయాలి. జెరూసలెం ఆర్టిచోక్ దుంపలు, మొక్క అంతటినీ, ముఖ్యంగా ఆకులను ఔషధాల తయారీలో వినియోగించటం అనాదిగా ఉందనటానికి ఆధారాలున్నాయి. వాపు, నొప్పి, ఎముకలు కట్టుకోవటానికి, చర్మ గాయాలకు మందుగా ఇది పనిచేస్తుంది. యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్‌గా పనిచేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. మధుమేహాన్ని, ఊబకాయాన్ని తగ్గించే గుణం కూడా ఉంది. మలబద్ధకాన్ని పోగొట్టటం, జీవక్రియను పెంపొందించటం, కేన్సర్ నిరోధకంగా పనిచేయటం వంటి అనేక అద్భుత ఔషధ గుణాలు ఇందులో ఉన్నాయి. బీపీ, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించటంలోనూ ఉపకరిస్తుంది. అండర్సన్, గ్రీవ్స్ అనే ఇద్దరు శాస్త్రవేత్తల చెప్పిందేమంటే.. జెరూసలెం ఆర్టిచోక్ డి-లాక్టిక్ యాసిడ్ రూపంలో లాక్టిక్ యాసిడ్‌ను ఉత్పత్తి చేస్తుందని నిర్ధారణైంది. అంటే, పారిశ్రామిక ఉత్పత్తుల్లో దీన్ని ఉపయోగించుకోవడానికి ఎంతో అవకాశం ఉందన్నమాట. రోటనారోధక వ్యవస్థ లోపాలు, దీర్ఘకాలిక నిస్సత్తువ, గుండె జబ్బులు, జీర్ణకోశ వ్యాధులు, రొమ్ము కేన్సర్, మలబద్ధకం, పేను తదితర వ్యాధులు, రుగ్మతల నివారిణిగా పనిచేస్తుందని చెబుతున్నారు. రోగనిరోధక శక్తిని ప్రేరేపించటం, దేహం లో నుంచి కలుషితాలను బయటకు పంపటంలో దోహదకారిగా ఉంటుంది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ఈ దుంపల ఉపయోగాలు అన్నీ ఇన్నీ కావు. జెరూసలెం ఆర్టిచోక్ దుంపలను చెరకు, మొక్కజొన్న మాదిరిగా జీవ ఇంధనాల తయారీలోనూ వాడుకోవచ్చుట. హెక్టారు పొలంలో పండే దుంపలతో 1500-11,000 లీటర్ల ఇథనాల్ తయారు చేయొచ్చు.

### భార లోహాలను సంగ్రహిస్తుంది..

జెరూసలెం ఆర్టిచోక్ మొక్క భార లోహాలను సంగ్రహించే స్వభావం కలిగి ఉందని పరిశోధకులు గుర్తించారు. జనావాసాల నుంచి వెలువడే మురుగు నీటిలో నుంచి, నేలలో నుంచి భార లోహాలను సంగ్రహించడానికి ఈ మొక్కలను ఉపయోగించ వచ్చని చెబుతున్నారు. అల్బిక్ రకం జెరూసలెం ఆర్టిచోక్ మొక్కల్లో ఈ గుణం ఎక్కువగా ఉందట. దీని మొక్కల చొప్ప పశువులకు మొక్కజొన్న చొప్ప సైలేజీకి బదులు వాడొచ్చు. భూసారం తక్కువగా ఉన్న నేలల్లో ఆచ్ఛాదనగా పచ్చిరొట్ట పెంచటానికి, జీవ ఇంధనాల తయారీకి పచ్చిరొట్ట విస్తారంగా పెంచాలనుకుంటే కూడా జెరూసలెం ఆర్టిచోక్ దుంప పంట ఎంతో ఉపయోగ పడుతుందని పరిశోధకులు చెబుతున్నారు.

### షుగర్ రోగులకు ఉపయోగకరం

టైప్ 2 షుగర్, ఊబకాయంతో బాధపడే వారిలో ఇన్సులిన్‌ను విడుదలకు దోహదపడే ఇనులిన్‌ను ఈ దుంప కలిగి ఉంది. ఫ్రక్టోజ్, ఓలిగోఫ్రక్టోస్ తదితర సుగర్స్‌ను నియంత్రించే గుణం జెరూసలెం ఆర్టిచోక్‌కు ఉంది. సాధారణంగా ఇనులిన్‌ను చికొరీ,జెరూసలెం ఆర్టిచోక్ నుంచి పారిశ్రామిక పద్ధతుల్లో వెలికితీస్తుంటారు. ఈ దుంపను సన్నగా తరిగి, వేడి నీటిలో మరిగించి ఇనులిన్‌ను వెలికితీసిన తర్వాత శు ద్ధి చేస్తారు. ఈ ద్రవం నుంచి ఇనులిన్ పొడిని తయారు చేస్తారు. ఈ పొడిని అనేక ఆహారోత్పత్తుల్లో వాడతారు. ఇటీవల కాలంలో ఈ పొడి, కాప్సూల్స్ రూపంలో ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఈ దుంపల్లో ఉండే ఫ్రక్టోజును ఔషధాలు, ఫంక్షనల్ ఫుడ్స్‌లో స్వీట్‌నర్‌గా వాడుతున్నారు. ఫ్రక్టోజ్ గ్లైసెమిక్ ఇండెక్స్ (23) గ్లూకోజ్ (100) లేదా సుక్రోజ్ (65) కన్నా తక్కువ కాబట్టి డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు జెరూసలెం ఆర్టిచోక్ దుంపలు ఆరోగ్యదాయకమైన ఆహారంగా బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి, మున్ముందు బాగా ప్రాచుర్యంలోకి వచ్చే అవకాశం ఉంది.

# డ్రాగన్ తోట : ఉపాయం ఉండాలేగానీ, నెలకు రూ.లక్ష ఈజీగా



ఉపాయం ఉండాలే గాని ఉద్యోగ విరమణ తర్వాత కూడా ఉత్సాహంగా మరో వృత్తిని చేపట్టి మంచి ఆదాయం పొందవచ్చనటానికి కేరళకు చెందిన ఓ విశ్రాంత ఉపాధ్యాయిని కృషే నిదర్శనం. కొల్లం పట్టణానికి చెందిన రెమాభాయ్ ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేసి రెండేళ్ల క్రితం ఉద్యోగ విరమణ చేసిన తర్వాత సాయిల్ లెస్ పద్ధతిలో తమ ఇంటిపైనే డ్రాగన్ ఫ్రూట్ సాగు చేయటం ప్రారంభించారు. ప్లాస్టిక్ డ్రమ్ముల్లో హైడ్రోపోనిక్ పద్ధతిలో డ్రాగన్ పండ్లను సాగు చేస్తున్నారు. నెలకు 500 కిలోల డ్రాగన్ ఫ్రూట్స్ దిగుబడి వస్తోంది. కిలో రూ. 200కు విక్రయిస్తూ నెలకు రూ. లక్ష వరకు ఆదాయం పొందుతున్నారు. ఏడాదికి 3 నెలలే డ్రాగన్ ఫ్రూట్ సీజన్ ఉంటుంది. రిటైరైన కొద్ది రోజులకే ఆమె తల్లి వృద్ధాప్యంతో మృతి చెందారు. ఆ వేదనలో నుంచి బయటపడటం కోసం ఏదైనా వ్యాపకం పెట్టుకోవాలనుకున్నారు. విదేశీ పండైన డ్రాగన్ సాగును ఇంటిపైనే ప్రారంభించారామె. నేలపైన పెంచడానికి ఇంటి దగ్గర ఖాళీ స్థలం లేదు. అందుకే మేడపై రెండొందల లీటర్ల బ్యారళ్లు 50 పెట్టి, వాటిల్లో వంద డ్రాగన్ మొక్కల్ని పెంచుతున్నారు. మట్టి మోసుకెళ్లి ఇంటిపైన పెట్టటం నాకు కష్టం అనిపించి సాయిల్ లెస్ పద్ధతిని ఎంచుకున్నానని రమాభాయ్ అంటున్నారు. కొన్ని రెడ్, కొన్ని ఎల్లో రకం డ్రాగన్ రకాలను నాటారు. ఎక్కువైన నీరు బయటకు పోవటానికి బ్యారెల్‌కు అడుగున బెజ్జం పెట్టి.. అందులో ఆకులు, రంపపు పొడి, వరి గడ్డి ముక్కలు, బ్యారెల్‌కు 3 కిలోల చొప్పున కం?ోస్టు ఎరువును దొంతర్లుగా వేశారు. వంద గ్రాముల బోన్ మీల్ కూడా కలిపి, మొక్కలు నాటారు. ఎండాకులు, కూరగాయ వ్యర్థాలు, చేపలు, రొయ్యల వ్యర్థాలు, ఆల్చిప్పలతో సొంతంగా తయారు చేసుకునే ద్రవరూప ఎరువులను మొక్కలకు ఆమె అప్పుడప్పుడూ ఇస్తున్నారు. దీంతో మొక్కలు పోషకలోపాల్లేకుండా ఆరోగ్యంగా పెరిగి మంచి దిగుబడినిస్తున్నాయని రమాభాయ్ సంతృప్తిని వ్యక్తం చేశారు. 'ఏదైనా కంటెయినర్‌లో కిలో చేపలు, రొయ్యలు, పీతల డొప్పలకు కిలో బెల్లంతో పాటు బొప్పాయి పండ్ల తొక్కలు కలపాలి. ఎండ తగలకుండా నీడన ఉంచి అప్పుడప్పుడూ కలియదిప్పుతూ ఉంటే.. 90 రోజులకు సేంద్రియ ద్రావణం సిద్ధమవుతుంది. ఇది కాల్షియం, ఫాస్ఫరస్‌ను పుష్కలంగా అందిస్తుంది. ఆ బలంతో డ్రాగన్ మొక్కలు చక్కగా కాస్తున్నాయి' అన్నారు రమాభాయ్. జెసిస్ వరల్డ్ పేరిట యూట్యూబ్ ఛానల్‌ను కూడా ఆమె ప్రారంభించారు. సీజన్‌లో మా ఇంటిపైన 200-300 డ్రాగన్ పూలు కనువిందు చేస్తుంటే నా వయసు 60 నుంచి 20కి తగ్గిపోతుంది. బాధలన్నీ మర్చిపోతున్నా అంటున్నారామె సంతోషంగా!

శుభోదయం DIGITAL PAPER WWW.SUBHODAYAMDAILY.COM ప్రతి అక్షరం..ప్రజా సమరం......!

## విద్యార్థులతో ముచ్చటించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



కడప : కడప మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ (మెయిన్) నందు ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ టీచర్ మీట్ లో భాగంగా ముందుగా మహాత్మా గాంధీ బ్లాకు 6వ తరగతి సి- సెక్షన్ విద్యార్థులతో శనివారం కాసేపు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ముచ్చటించారు. ప్రతి బెంచ్ దగ్గరికి వెళ్లి విద్యార్థుల ఆప్యాయంగా పేర్లు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కరచాలనం చేశారు. చంద్రిక అనే విద్యార్థి వేసిన పవన్ కళ్యాణ్ పెన్సిల్ ఆర్ట్ ను ఆయనకు అందజేయగా దానిపై సంతకం చేసి విద్యార్థికి ఇచ్చారు. పింగళి వెంకయ్య బ్లాక్ 8వ తరగతి డి సెక్షన్ నందు విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం 10వ తరగతి బి సెక్షన్ విద్యార్థులు తయారుచేసిన రైల్వే రోప్ ఎలివేటర్ ప్రాజెక్ట్ ను ఆయన తిలకించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ బ్లాక్ 10 వ తరగతి డి- సెక్షన్ విద్యార్థులతో ముచ్చటించారు. క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. వివిధ ఆటల్లో రాణిస్తున్న విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. క్లాస్ రూమ్ లో ఉన్న డిజిటల్ బోర్డును పరిశీలించారు. పదవ తరగతికి చెందిన బాలికలకు క్రికెట్ నెట్స్ లేవని, ప్రాక్టీస్ సరిగా అందడంలేదని తెలుపగా సమస్యను పరిష్కరిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అందరూ బాగా చదవాలని స్వసక్తితో ఎదిగి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రులు వేసిన రంగోలి ముగ్గులను ఆయన పరిశీలించి వారితో సెల్ఫీలు దిగారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్ బోర్డు నందు సంతకం చేశారు. 20 ఏళ్లుగా పాఠశాలల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్, మండల్ ఇన్ఫర్మేషన్ సిస్టం కోఆర్డినేటర్ లుగా పనిచేస్తున్నామని తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేయగా.. పరిశీలిస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

## బాపట్లలో సీఎం చంద్రబాబు పర్యటన



బాపట్ల : నేడు బాపట్లలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటిస్తున్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు బాపట్ల మున్సిపల్ హై స్కూల్ లో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్, అండ్ టీచర్స్ మీటింగ్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు విద్యార్థులతో ముచ్చటించారు. ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. పాఠశాల పరిస్థితులపై ఆరా తీశారు. పాఠశాలల అభివృద్ధికి సహకరించిన పూర్వ విద్యార్థులను సీఎం చంద్రబాబు సత్కరించారు. ఇదిలా ఉండగా. కడప మున్సిపల్ హైస్కూల్కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు వెళ్లారు. అక్కడి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. మరోవైపు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన వేళ శనివారం బాపట్ల పట్టణంలో ట్రాఫిక్ మళ్లింపు చేపట్టినట్లు ఎస్పీ తుషార్ డూడీ వెల్లడించారు. ట్రాఫిక్ మళ్లింపుపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. చీరాల నుంచి బాపట్ల మీదుగా పొన్నూరు, గుంటూరు వైపు వెళ్లే వాహనాలను, అంబేద్కర్ సర్కిల్, జమ్ములపాలెం ఫ్లైఓవర్, ఉప్పరపాలెం ఇందిరాగాంధీ సర్కిల్, దర్గా మీదుగా దారి మళ్లిస్తున్నట్లు తెలిపారు.

## 'బాబూ.. ఒక్కో రైతుకు 20వేల ఆర్థిక సాయం ఏమైంది?'



అనంతపురం: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించలేదన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో రైతు సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటానికి సిద్ధమైనట్టు తెలిపారు. వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ..'ముఖ్యమంత్రి చంద్రబాబుది అసమర్థత పాలన. హామీలను అమలు చేయడంలో టీడీపీ కూటమి ప్రభుత్వం విఫలమైంది. రైతు సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటానికి సిద్ధం. ఈనెల 13వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద వైఎస్సార్సీపీ నిరసన కార్యక్రమం జరుగుతుంది. అనంతపురంలో ర్యాలీ, అనంతరం కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తాం. రైతు భరోసా పథకం కింద ఒక్కో రైతుకు 20వేల ఆర్థిక సాయం ఏమైంది?. ధాన్యం కొనుగోలు, మద్దతు ధర కల్పించడంలో చంద్రబాబు సర్కార్ విఫలమైందన్నారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య మీడియాతో మాట్లాడుతూ..'రైతులకు భరోసా కల్పించడంలో చంద్రబాబు సర్కార్ విఫలమైంది. రైతులకు ఇచ్చిన హామీలను టీడీపీ కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించలేదు. ఈనెల 13వ తేదీన వైఎస్సార్సీపీ చేపట్టిన నిరసన కార్యక్రమం విజయవంతం చేయండి అని పిలుపునిచ్చారు.

## అది 'విద్యా మీట్' కాదు..దగా మీట్



తాడేపల్లి: వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి తన హాయంలో విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తెచ్చారని, మధ్యాహ్న భోజనం దగ్గర్నుంచి స్కూళ్ల బాగు వరకు అన్నిటినీ అభివృద్ధి చేశారని మాజీ మంత్రి మేరుగ నాగార్జున గుర్తుచేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యాలయంలో శనివారం(డిసెంబర్7) మేరుగ నాగార్జున మీడియాతో మాట్లాడారు. '45 వేలకు పైగా స్కూళ్లను నాడునేడు కింద వైఎస్ జగన్ బాగు చేశారు. చంద్రబాబు వచ్చాక ఇంగ్లీషు మీడియం,ట్యాబులు,మంచి మధ్యాహ్న భోజనం ఇలా అన్నిటినీ దూరం చేశారు.ఇవన్నీ బాగుచేయడం వదిలేసి ఇప్పుడు విద్యా మీట్ పెడతారంట.అది విద్యా మీట్ కాదు.దగా మీట్. విద్యారంగంలో వైఎస్ జగన్ తెచ్చిన సంస్కరణలను నిలిపేసి ఏం చేయదలచుకున్నారు? రూ.3,900 కోట్ల బకాయిల గురించి మాట్లాడకుండా ఈ విద్యామీట్లు ఎందుకు పెడుతున్నారు?జగన్ ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీషు మీడియం పెడితే చంద్రబాబు కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారు.చంద్రబాబు ప్రభుత్వపు కుట్రలకు విద్యారంగం పూర్తిగా నాశనం అయింది.ఉన్నత విద్యామండలిలో కూడా దారుణాలు జరుగుతున్నాయి. ఇరవై మంది వైస్ ఛాన్సిలర్లను బెదిరించి రాజీనామాలు చేయించారు.ఇప్పటికీ కొత్తగా ఎవరినీ నియమించలేదు.దీన్నిబట్టే విద్యారంగంపై ఈ ప్రభుత్వానికి ఎంత వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవచ్చు.విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం సర్వనాశనం చేసింది.రూ.72వేల కోట్లు కేటాయించి విద్యారంగంలో వైఎస్ జగన్ పెద్దఎత్తున సంస్కరణలు తీసుకొచ్చారు.అంతకుమించి చేయాలనుకుంటే చంద్రబాబు కూడా అభివృద్ధి చేయాలి. అంతేకానీ విద్యా రంగాన్ని నాశనం చేయొద్దు'అని మేరుగ నాగార్జున అన్నారు.

# 'ప్రజాప్రభుత్వం'లో ఉద్యోగ, ఉపాధి ఉందా




ప్రత్యేక తెలంగాణ సాధనకు జరిగిన ఉద్యమంలో నీళ్లు, నిధులు,నియమకాలే ప్రధాన డిమాండ్లు, ఇందులో నీళ్లు, నిధుల గురించి పక్కనపెడితే గత బీఆర్ఎస్ సర్కార్ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడం పట్ల నిర్లక్ష్యం వహించింది. ఉద్యోగాలివ్వకుండా, ఇచ్చిన నోటిఫికేషన్లు కూడా పేపర్లీకులు, పరీక్షల వాయిదాలు, కోర్టు వివాదాలు సృష్టించేలా ఉండటంతో నిరుద్యోగుల్లో తీవ్ర ఆందో ళన తలెత్తింది. దీంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని, బీఆర్ఎస్కు వ్యతిరేకంగా నిరుద్యోగుల తరపున అప్పటి పీసీసీ అధ్యక్షునిగా రేవంత్రెడ్డి, భట్టి విక్రమార్కలు పాదయాత్రలు చేశారు. వారి అధినాయకుడు రాహుల్గాంధీ సైతం హైదరాబాద్లో నిరుద్యోగులతో ములాఖత్ అయ్యారు.ఉద్యోగాల కల్పనకై యూత్ డిక్లరేషన్ను ప్రవేశపెట్టి ఉద్యోగాలిస్తామని చెప్పడంతో తెలంగాణలోని యాభై లక్షల మంది నిరుద్యోగుల ఓట్లతో రేవంత్రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మరి ఈ ఏడాది కాలంలో నిరుద్యోగుల ఆశలు ఫలించాయా? మేనిఫెస్టోలో పెట్టిన హామీలు అమలయ్యాయా? పాదయాత్రలో చేసిన వాగ్దానాలు నెరవేరాయా?పరిశీలించాల్సిన సమయమిది.దకాంగ్రెస్ అధికారంలోకి రాకముందు యువతకు అనేక హామీలిచ్చింది.బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగాలను కూడా అమ్ముకుంటోందని, పదేండ్లుగా ఎలాంటి ఉద్యోగాలను భర్తీచేయలేదని, తాము అధికారంలోకి వస్తే మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పింది. గత ప్రభుత్వం టీఎస్పీఎస్సీని సొంత సంస్థగా మార్చుకుందని, తాము దేశంలో యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని తీర్చిదిద్దుతామని తెలిపింది. అధికారంలోకి వచ్చిన ఈ ఏడాది కాలంగా చూస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వక పోగా గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ల ద్వారా 53,310 ఉద్యోగాలను మాత్రం భర్తీ చేసింది. అయితే మిగతా లక్షా యాభై వేల ఉద్యోగాలు సంగతి ప్రస్తావించింది లేదు. అంతే కాకుండా విద్యా, ఉపాధి అవకాశాలకు యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పింది. ప్రభుత్వ రాయితీలు పొందుతున్న ప్రయివేటు కంపెనీల్లోనూ తెలంగాణ యువతకు 75శాతం రిజర్వేషన్లు కల్పించి ఉద్యోగాలిస్తామని పేర్కొంది. సెంట్రలైజ్డ్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ద్వారా ఏడు జోన్లలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్లను నెలకొల్పి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీన్చింది. వీటిల్లో ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదు. ఇవే కాదు, అన్ని స్థాయిల్లో ఉద్యో గాలు పొందలేని యువతకు ఆర్థిక సహకారానికి రూ.వెయ్యి కోట్లతో రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటుచేసి స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తామని చెప్పింది. కానీ ఏడాది గడిచినా ఆ ఊసే ఎత్తడం లేదు.

### అమలుకాని జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి

తెలంగాణలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వనరులకు కొదవేమిలేదు. వాటిని ఉపయోగించుకుని పరిశ్రమలు ఏర్పాటుచేసి స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. సింగరేణి, కెటిపిఎస్, గ్రానైట్, ఫ్రూట్స్, లెదర్, పాడి, బయ్యారం ఉక్కు లాంటి స్థానిక పరిశ్రమలను జిల్లా స్థాయిల్లో ఏర్పాటు చేయవచ్చు. కానీ, కాంగ్రెస్ సర్కార్ ఆపని చేయడం లేదు. గత సర్కార్లాగే నిరుద్యోగులకు సంబంధించిన కొన్ని అంశాల్లో మొండిగా వ్యవహరిస్తున్నది.అసలు బిస్వాల్ కమిటీ చెప్పిన ఖాళీ పోస్టుల భర్తీపైన ఫోకస్ చేయకుండా దేశంలో ఒకే ఏడాదిలో 53వేల ఉద్యోగాలిచ్చిన ఘనత తమదేనని ప్రచారం చేసుకుంటోంది. ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్రంలో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయో, ఏ నెలలో ఎన్ని ఉద్యోగ నియామకాలు చేపడతామో జాబ్ క్యాలెండర్ ప్రకటించి అమలు చేస్తామని నమ్మబలికింది. కానీ అధికారంలోకి వచ్చిన ఆరునెలల తర్వాత ఇదే జాబ్ క్యాలెండర్ అంటూ ప్రణాళిక లేకుండా, తూతూ మంత్రంగా ఉద్యోగాల భర్తీకి చర్యలంటూ ఓ క్యాలెండర్ను ప్రకటించింది. ఇందులో ఎన్ని ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయో, ఎంత కాలా నికి ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారో కనీస ప్రస్తావన లేదు. ప్రకటించిన వాటికి కూడా ఇప్పటివరకు షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తోంది. దీంతో జాబ్ క్యాలెండర్ ప్రక్రియనే ఓ ప్రశ్నార్థకంగా మారింది. అంతేకాదు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ భృతి రూ.4వేలు ఇస్తామని ప్రకటించింది. కానీ బడ్జెట్లో దీనికి సంబంధించి నిధులు కేటాయించలేదు. అంటే ఇది అమలుకు నోచుకునే పరిస్థితి లేనట్టే కనిపిస్తోంది.


### వివాదాలు, నిర్బంధాలు, ప్రచార ఆర్భాటాలు

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగాల కల్పనే తమ ప్రధాన ఎజెండాగా తీసుకున్న కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉపాధి ఖఅవకాశాలను,ఉద్యోగాల కల్పనను గొప్ప ప్రచార అస్త్రంగా మార్చుకుంది. గత ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ రద్దుచేసి అద నంగా పోస్టులను కలిపి నూతన నోటిఫికేషన్ వేసింది. ఈ డీఎస్సీ ప్రకటనపై రాష్ట్రంలో నిరుద్యోగత యువత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టింది. ప్రభుత్వం చెప్పే మెగా డీఎస్సీ అంటే 11వేల పోస్టులు కాదని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల పోస్టులను భర్తీ చేస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలని నిరుద్యోగ యువత కోరింది. అంతేకాదు, డీఎస్సీ పరీక్షలు ఉన్న సందర్భంలోనే గ్రూప్1, ఇతర పోటీపరీక్షలు వస్తున్నాయని, డీఎస్సీని కొంతకాలం వాయిదా వేయాలని, ప్రిపరేషన్కు తగిన సమయమివ్వాలని విన్నవించింది. హైదరాబాద్ అశోక్నగర్ చౌరస్తాలో నిరుద్యోగ అభ్యర్థులు ప్రతిరోజు శాంతియుతంగా తమ ఆవేదనను నిరసనల రూపంలో తెలిపింది. ప్రభుత్వం స్పందించపోగా ప్రశ్నించిన అభ్యర్థులపై ఉక్కుపాదం మోపింది. ఈ ఆందోళనల వెనుక కోచింగ్ సెంటర్ల నిర్వాహకులున్నారని అసత్య ప్రచారం చేసింది. గ్రూప్ 1 అభ్యర్థులపై పోలీసులతో లాఠీచార్జీ చేయించి, తీవ్ర గాయాల పాల్జేసింది.పైగా కేసులు కూడా బనాయించింది. జీవో 29పై కూడా ప్రభుత్వం సరైన అవగాహన కల్పించకుండా అనేక గందరగోళ పరిస్థితులు సృష్టించింది. ఈ జీవో ప్రకారం ఎలా రిక్రూట్మెంట్ చేస్తారో కూడా కనీసం అభ్యర్థులకు వివరించక వారిని ఆందోళనకు గురిచేసింది. ఉద్యోగ అవకాశాలు, కొత్త నోటిఫికేషన్, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగభృతి, యూత్ డిక్లరేషన్ అమలు గురించి అడుగుతున్న నిరుద్యోగ యువతపై నిర్బంధకాండ ప్రయోగిస్తోంది. గత సర్కార్లాగే రాష్టవ్యాప్తంగా నిరుద్యోగుల ముందస్తు అరెస్టులు, లాఠీఛార్జీలు, కేసులు బనాయించడం 'ప్రజాప్రభుత్వం'లోనూ షరమామూలే అయింది.

### హామీలు మరిచి..యువతను ఏమార్చి

తాము అధికారంలోకి రాగానే టీఎస్పీఎస్సీని టీజీపీఎస్సీగా మార్చుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పేరైతే మార్చింది గానీ, నిరుద్యోగుల ఆశల్ని నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందింది. రాష్ట్రంలో ఖాళీలకనుగుణంగా ఉద్యోగావకాశాలు కల్పించాలని యువత అడుగుతుంటే ఇచ్చిన అరకొర ఉద్యోగాలకు ప్రచార ఆర్భాటాలు చేపట్టింది. ఎల్బీ స్టేడియంలో నియామాక పత్రాలందజేసే కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇటీవల పెద్దపల్లిలోనూ ప్రజాపాలన విజయోత్సవాల(యువ వికాసం) పేరుతో పెద్ద బహిరంగసభ తల పెట్టింది. ఈ సభల ద్వారా ఉద్యోగ నియామకాలు, ఉపాధి కల్పనకు సంబంధించి యువతను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ ఈ ఏడాది పాలనలో ప్రణాళికబద్ధంగా యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పినా ఆ దిశగా చర్యల్లేవు. మరో డీఎస్సీ ప్రకటన, గురుకులాల పోస్టుల భర్తీ, పోలీస్ రిక్రూట్మెంట్, గ్రూప్స్ పోస్టుల భర్తీతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల్లో బిస్వాల్ కమిటీ ఇచ్చిన ఖాళీ పోస్టుల ఆధారంగా స్పష్టమైన జాబ్ క్యాలెండర్ను ప్రకటించలేదు. అందుకే కాంగ్రెస్ ప్రచార ఆర్భాటాలు మానుకుని ఎన్నికల్లో యూత్ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే దిశగా కార్యచరణకు పూనుకోవాలి. లేదంటే గత ప్రభుత్వంలాగే కాంగ్రెస్ సర్కార్ కూడా యువత ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది.

# దక్షిణ కొరియాలో సంక్షోభం



అవినీతి ఆరోపణలు చుట్టుముట్టినప్పుడు, విపక్షాలు నిలదీసినప్పుడు నిరంకుశ పాలకులకు రెండు ఎత్తుగడలు గుర్తుకువస్తాయి. ఒకటి, తమను వేలెత్తి చూపేవారిపై దేశ వ్యతిరేక శక్తులుగా ముద్రవేయడం. రెండు, ప్రజాస్వామ్యాన్ని పక్కనపెట్టి అత్యవసర పరిస్థితి విధించడం. దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఆ పనే చేశారు. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణకు డిమాండ్ చేస్తున్న విపక్షాలను జాతి ద్రోహులుగా దూషించారు. ఉత్తరకొరియా బూచిని భూతద్దంలో చూపారు. విపక్షాలు శత్రుదేశ ఏజెంట్లుగా మారారని బట్టకాల్చి మీద వేశారు. చేజారిపోతున్నట్టు కనిపిస్తున్న తన అధికారాన్ని పదిలం చేసుకునేందుకు చివరి అస్త్రంగా సైనిక పాలన (మార్షల్ లా)ను ప్రయోగించారు. ఈ హఠాత్ పరిణామం దక్షిణ కొరియా ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. 50 ఏండ్లుగా మరచిపోయిన సైనిక పాలన పీడకల మరోసారి తమను కమ్మేసే సరికి వారు అప్రమత్తమయ్యారు. విపక్షాలు సకాలంలో స్పందించి ప్రజల మద్దతు కూడగట్టి గట్టిగా ప్రతిఘటించడంతో కొన్ని గంటల్లోనే పరిస్థితి తారుమారైంది. సైనిక పాలనకు వ్యతిరేకంగా పార్లమెంటు తీర్మానం చేయడంతో యూన్ తన ఫర్మానాను వెనక్కి తీసుకున్నారు. అధ్యక్ష పదవిలో కొనసాగే నైతిక అర్హతను యూన్ కోల్పోయారని, దుస్సాహసానికి పాల్పడినందుకు గానూ అభిశంసన తప్పదని విపక్షాలు పట్టుబడుతున్నాయి. రాజ్యాంగ న్యాయస్థానం అభిశంసనకు అనుకూలగా తీర్మానిస్తే యూన్ అధ్యక్ష పదవిని కోల్పోవడమే కాకుండా విచారణను ఎదుర్కోవాల్సి వస్తుంది. 1979లో సైనిక నియంత పార్క్ చుంగ్ హీ హత్య జరిగిన సమయంలో చివరిసారిగా దక్షిణ కొరియాలో మార్షల్ లా విధించారు. సుదీర్ఘకాలం సైనిక నియంతృత్వం కింద కొనసాగిన దక్షిణ కొరియా 1987 నుంచి పార్లమెంటరీ ప్రజాస్వామ్యంగా మారిపోయింది. ఆ తర్వాత మార్షల్ లా విధించాల్సిన అవసరం రాలేదు. తీవ్ర జాతీయవాది అయిన యూన్ 2022 మే నెలలో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు విపక్ష లిబరల్ డెమొక్రాట్లను అధిక సంఖ్యలో గెలిపించి ఆయన అధికారానికి ముకుతాడు వేశారు. దీంతో తీవ్ర జాతీయవాదానికి, ఉదారవాదానికి మధ్య ఆధిపత్య పోరు మొదలైంది. పార్లమెంటు నిర్ణయాలను యూన్ వీటో చేస్తుండటం, అధ్యక్షుని నిరంకుశ ఫర్మానాలను తిరస్కరిస్తూ పార్లమెంటు తీర్మానాలు చేస్తుండటంతో దక్షిణ కొరియాలో ఘర్షణ వాతావరణం నెలకొన్నది. అవినీతి ఆరోపణలు, వివాదాలు ఈ ఘర్షణకు ఆజ్యం పోశాయి. అధ్యక్షుని సతీమణి విదేశీయుల నుంచి విలువైన కానుకలను అందుకోవడంపైనా విమర్శలు వచ్చాయి. దీనిపై విచారణకు యూన్ మోకాలడ్డు పెట్టడంతో రెండు ప్రభుత్వ వ్యవస్థల మధ్య వైరం తారస్థాయికి చేరుకున్నది. ఈ నేపథ్యంలోనే తనను చుట్టుముట్టిన సమస్యల నుంచి బయట పడేందుకు సులభ మార్గంగా సైనిక పాలనను ఎంచుకుని యూన్ భంగపడ్డారు. మొత్తం మీద సైనిక పాలన ముప్పు తొలగిపోయినందుకు దక్షిణకొరియా ప్రజలు హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు. నిరంతర అప్రమత్తతే ప్రజాస్వామ్యానికి రక్ష అనే విజ్ఞుల మాట ఈ సందర్భంగా గుర్తుకు రాక మానదు.

# తెరవెనుక దోపిడీ.. తెరముందు గారడీ!




దేశంలో కష్టపడే ప్రజలున్నారు. రోజురోజుకు సంపద పెరుగుతూనే ఉన్నది. కానీ, ఆ పెరిగిన సంపద కొంతమంది చేతుల్లోకి చేరిపోతున్నది. పాలకులు తమ ఆశ్రిత పెట్టుబడిదారులకు ప్రజల ఆస్తులను, ప్రకృతి సంపదను దోచిపెడుతున్నారు. పెట్టుబడిదారుల నష్టాలను సోషలైజ్ చేస్తూ, వారి లాభాలను మాత్రం ప్రైవేటైజ్ చేస్తున్నారు. అందుకు ఉదాహరణే దేశంలో పేరుమోసిన ఆశ్రిత పెట్టుబడిదారుడు గౌతమ్ అదానీ. అధికార పీఠాలపై ఆసీనులైన వాళ్ల అండదండలతో వ్యాపార సామ్రాజ్యాన్ని అదానీ విస్తరించిన తీరును చూస్తుంటే ప్రజలు కట్టబెట్టిన అధికారాన్ని పాలకులు ఎంత బహిరంగంగా హేళన చేస్తున్నారో అర్థమవుతున్నది. ప్రభుత్వ పెద్దలను మచ్చిక చేసుకోవడం, కీలక వ్యక్తులకు లంచాలు కుమ్మరించడం ప్రభుత్వాల అండదండలతో సంపద పెంచుకోవడం.. ఇదీ అదానీ వ్యాపార సూత్రం. మన దేశంలోనే కాదు, విదేశాల్లోనూ అదానీ వ్యాపారాలపై ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. భారత ప్రధాని మోదీ ఒత్తిడి మేరకే విద్యుత్ ప్రాజెక్టును కట్టబెట్టాల్సి వచ్చిందని స్వయంగా శ్రీలంక విద్యుత్ శాఖ ప్రతినిధులు ఆ దేశ పార్లమెంట్లో ప్రకటించారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అయితే, ఇలా పెద్దల అండదండలతో దూసుకుపోతున్న అదానీ అమెరికాలో మాత్రం చతికిలపడ్డాడు. అమెరికాలో పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బును భారత్లోని పలు రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్యులకు లంచాలుగా ఇచ్చారని అగ్రరాజ్యం తాజాగా ఓ కేసు నమోదు చేసింది. అంతేకాదు, అరెస్టుకు వారంట్ కూడా జారీ చేసింది. దీంతో కెన్యా వెంటనే అదానీతో ఉన్న ఒప్పందాలను రద్దు చేసుకున్నది. ప్రధాన విమానాశ్రయ అభివృద్ధి, 30 ఏండ్ల నిర్వహణ కోసం రూ.15,631 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు కెన్యా ప్రభుత్వం అదానీతో గతంలో ఒప్పందం చేసుకున్నది. అలాగే పవర్ లైన్ల నిర్మాణానికి రూ.6,218 కోట్లతో అగ్రిమెంట్ కుదుర్చుకున్నది. ఎప్పుడైతే అమెరికా కేసు నమోదు చేసిందో ఆ వెంటనే ఈ రెండు ఒప్పందాలను రద్దు చేసుకున్నట్టు కెన్యా అధ్యక్షుడు రూటో తేల్చిచెప్పారు. టీఆర్ఎస్, బీఆర్ఎస్గా రూపాంతరం చెందిన తర్వాత కేసీఆర్ 2023 ఫిబ్రవరిలో నాందేడ్లో తొలి బహిరంగ సభ నిర్వహించారు. ఆ సభ అనంతరం నేషనల్ మీడియాతో మాట్లాడిన కేసీఆర్ బీజేపీ, అదానీ స్నేహాన్ని ఎండగట్టారు. 'అదానీ కంపెనీలో ఎల్ఐసీ రూ.80 వేల కోట్ల పెట్టుబడి పెట్టడం సరికాదు. ప్రపంచంలోనే అతిపెద్ద బీమా కంపెనీ అయిన ఎల్ఐసీ వ్యవహారంలో కేంద్రం ఎందుకు జోక్యం చేసుకుంటున్నది? అదానీ అవినీతిపై కేంద్రం జాయింట్ పార్లమెంటరీ కమిటీ-జేపీసీ ఏర్పాటు చేయాలి' అని డిమాండ్ చేశారు. ఇలా అంతర్జాతీయంగా అవినీతి ముద్ర వేసుకున్న అదానీని అటు భారత్లో, ఇటు మన తెలంగాణలో నెత్తికెత్తుకోవడానికి కారణాలేమిటో ఏలికలకే తెలియాలి. అదానీ అరెస్టుకు అమెరికా కోర్టు వారంట్ జారీ చేయడంతో భారత్లో అంటకాగినవాళ్లంతా ఉలిక్కిపడ్డారు. ఇక తెలంగాణ విషయానికి వస్తే ప్రతిపాదిత స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల చందాను తీసుకోవడానికి సిద్ధంగా లేమంటూ సీఎం రేవంత్రెడ్డి వెనుకడుగు వేశారు. కానీ, అదానీతో చేసుకున్న ఒప్పందాలపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పూణెలో పర్యటించిన రేవంత్ మోదీ, అదానీ కలిసి దోపిడీకి ప్లాన్ చేశారని, మరాఠీలు ఆదమరిస్తే ఆర్థిక రాజధాని ముంబై ఆగమైతుందని విమర్శించారు. మహారాష్ట్రలో దోపిడీ కోసం పెట్టుబడులు పెట్టే అదానీ.. రేవంత్రెడ్డితో చేసుకునే ఒప్పందాల ద్వారా తెలంగాణను ఉద్ధరిస్తారా అనే విషయమై ఆయనే సెలవియ్యాలి. ఇక్కడ విషయం రూ.100 కోట్ల చందాకు సంబంధించినది మాత్రమే కాదు, దావోస్లో అదానీ కంపెనీలతో రేవంత్రెడ్డి చేసుకున్న పెట్టుబడుల ఒప్పందాలు, నల్గొండ జిల్లాలో అదానీకి చెందిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతులపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. రేవంత్ పరిభాషలో చెప్పాలంటే దోపిడీదారుడైన అదానీతో ఆయన చేసుకున్న ఒప్పందాలు పారదర్శకంగా జరిగాయని ప్రజలు ఎలా నమ్మాలి? అదానీ కంపెనీ నుంచి బొగ్గు కొనుగోళ్లు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రం ఒత్తిడి చేసిన సంగతి తెలిసిందే. కానీ, ఈ ప్రతిపాదనను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యతిరేకించారు. 'కోల్ ఇండియా మైనింగ్ కంటే సింగరేణి గొప్పగా పనిచేస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించే లక్ష్యంతో సింగరేణిని కాపాడుకుంటాం. టీఎస్జెన్కో ఆధ్వర్యంలోనే బొగ్గు ఉత్పత్తిని కొనసాగిస్తాం. దేశంలో రూ.3 వేల నుంచి రూ.4 వేలకు టన్ను బొగ్గు లభ్యమౌతున్నప్పుడు అదానీ కంపెనీకి చెందిన ఆస్ట్రేలియా బొగ్గును టన్నుకు రూ.30 వేల నుంచి 40 వేలు వెచ్చించి కొనాల్సిన అవసరం ఏమిటి? అదానీ నుంచి బొగ్గు కొనుగోలు చేయాలంటూ రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి పెంచడంలో ఆంతర్యమేంటి?' అని 2017లోనే ఆయన ప్రశ్నించారు. అమెరికాలోని హిండెన్బర్గ్ సంస్థ 2023లోనే అదానీపై తీవ్ర ఆరోపణలు చేసింది. స్టాక్మార్కెట్లో అదానీ కంపెనీ షేర్ల విషయంలో అవకతవకలకు పాల్పడుతున్నదని నివేదికను విడుదల చేసింది. దీంతో స్టాక్ మార్కెట్లో అదానీ షేర్ల విలువ ఘోరంగా పతనమైంది. అదానీ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ-జేపీసీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ కూడా డిమాండ్ చేశారు. దేశంలో ప్రధాని మోదీ, అదానీ కలిసి దోపిడీకి పాల్పడుతున్నారని రాహుల్ ఆరోపణలు చేస్తున్నారు. కానీ, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అదానీతో వేల కోట్ల రూపాయల ఒప్పందాలు ఎలా చేసుకుంటున్నది? అయితే, దావోస్ వేదికగా అదానీ కంపెనీతో రేవంత్ చేసుకున్న రూ.12,440 కోట్ల ఒప్పందం రాహుల్కు తెలియకుండానే జరిగిందా? ఇదిలా ఉంటే.. రామన్నపేటలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి రెడ్ కార్పెట్ పర్చడం, కొడంగల్లో సిమెంట్ ఫ్యాక్టరీకి ప్రతిపాదనలపై రేవంత్ ప్రభుత్వ వైఖరేంటో ప్రజలకు స్పష్టతను ఇవ్వాలి. అదానీతో రేవంత్ చేసుకున్న నేటి ఒప్పందాలు, రేపటి కుంభకోణాలనే విమర్శలు వినిపిస్తున్నాయి. తెరవెనుక దోపిడీ మంత్రాంగం నడుపుతూ తెరముందు గారడీ చేస్తున్నారంటూ రాహుల్, రేవంత్ పాలిట్రిక్స్ను ప్రజలు తూర్పారపడుతున్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీగా ఒక స్టాండ్, తెలంగాణలో అధికార పార్టీగా మరో స్టాండ్ తీసుకుంటూ అవినీతి ఆరోపిత అదానీకి కాంగ్రెస్ పార్టీ ఎర్ర తివాచీ పరుస్తున్నది. దీని వెనుక ఉన్న మతలబు ఏమిటో ప్రజలకు తెలువదా? దేశ సంపదను ఒకరు, రాష్ట్ర వనరులను మరొకరు పోటీపడి అవినీతి, ఆశ్రిత పెట్టుబడిదారులకు కట్టబెట్టడం భవిష్యత్ తరాలకు నష్టదాయకం.

# మతి పోగొడుతున్న అందాల జాన్వీ




అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది. కానీ ఇప్పటి వరకు అక్కడ ఏ ఒక్క సినిమాతో హిట్ కొట్టలేక పోయింది. అయినా కూడా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఎప్పుడు వార్తల్లో నిలుస్తూ పెద్ద హీరోల సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటుంది. ప్రస్తుతం టాలీవుడ్ లో ఎన్టీఆర్ కు జోడీగా 'దేవర' సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు మరో వైపు రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబో మూవీలో కూడా నటిస్తున్న విషయం తెల్సిందే. ఒకే సారి టాలీవుడ్ లో రెండు పెద్ద సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు ముందు ముందు బాలీవుడ్ లో కూడా హిట్ కొట్టాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేసింది. విభిన్నమైన డ్రెస్ లో జాన్వీ కపూర్ కన్నుల విందు చేసింది. నడుము అందం చూపిస్తూ, క్లీవేజ్ షో చేసిన ముద్దుగుమ్మ షో కి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇలాంటి ఫోటో షూట్స్ కారణంగానే ఇన్నాళ్లు వార్తల్లో నిలుస్తోంది. అంతే కాకుండా హీరోయిన్ గా వరుస ఆఫర్లు సొంతం చేసుకుంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు దక్కాల్సిన ఆఫర్లు ఇన్నాళ్లు దక్కలేదని కూడా కొందరు అంటున్నారు. ఎన్టీఆర్ తో చేస్తున్న దేవర సినిమాను సెప్టెంబర్ లో విడుదల చేయబోతున్నారు. ఎన్టీఆర్ తో జాన్వీ కపూర్ దేవర 2 లో కూడా కనిపించబోతున్న విషయం తెల్సిందే. రామ్ చరణ్, జాన్వీ కపూర్ ల జోడీ కోసం మెగా ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.






# నీలిరంగు చీరలో అందాల అనసూయ

సోషల్ మీడియా యుగంలో తెలుగమ్మాయిలు కూడా గ్లామర్ షో విషయంలో తగ్గేది లే అంటూ హాట్ హాట్ అందాలతో సందడి చేస్తున్నారు. ఇన్ స్టాగ్రామ్ లో రెగ్యులర్ గా అందాల ఫోటోలని అప్ లోడ్ చేస్తూ ఫ్యాన్స్ కి కావాల్సినంత ట్రీట్ ఇస్తున్నారు. బుల్లితెర మహారాణులు సైతం గ్లామర్ షోకి సై అంటున్నారు. వీరికి రోల్ మోడల్ ఎవరంటే వెంటనే యాంకర్ అనసూయ అని చెబుతారు. టెలివిజన్ పై యాంకరింగ్ అంటే అనసూయకి ముందు, అనసూయ తర్వాత అని చెప్పొచ్చు. అంతకు ముందుకి మాటలతో గారడీ చేసే యాంకరమ్మలు తరువాత అందంతో ఆకర్షిస్తూ కుర్రాళ్ళు కూడా టీవీలకి అతుక్కుపోయేలా చేస్తున్నారంటే అనసూయ వేసిన పునాది అని చెప్పాలి. ఈ బ్యూటీ జబర్దస్త్ తో యాంకర్ గా కెరియర్ స్టార్ట్ చేసింది.  కామెడీ షోకి కాస్తా కలర్ ఫుల్ షోగా బాగా పాపులర్ కావడానికి అనసూయ అందం కూడా ఒక కారణం అని చెప్పొచ్చు. ఆ షో అనసూయకి స్టార్ ఇమేజ్ తీసుకొచ్చింది. ఆమె దారిలో తరువాత రష్మీ గౌతమ్ అడుగుపెట్టి సక్సెస్ అయ్యింది. బుల్లితెర నుంచి అనసూయ క్షణం మూవీతో బిగ్ స్క్రీన్ లోకి అడుగుపెట్టి అక్కడ కూడా సక్సెస్ అయ్యింది. రంగస్థలం, పుష్ప సినిమాలు అనసూయని ఏకంగా స్టార్ యాక్టర్ గా మార్చేశాయి. ప్రస్తుతం టాలీవుడ్ లో మంచి డిమాండ్ ఉన్న క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా అనసూయ మారిపోయింది. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో ఫ్యామిలీ వెకేషన్ ఫోటోలతో పాటుగా తన హాట్ హాట్ ఫోటోషూట్ లని షేర్ చేస్తూ ఉంటుంది. ఈ ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతాయి..   తాజాగా నీలిరంగు చీర కట్టుకొని అనసూయ దిగిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలలో ఆమె అందం కుర్రాళ్ళ మనసులని కొల్లగొట్టే విధంగా ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇక ఫోటోలపై అనసూయ ఇంటరెస్టింగ్ స్టోరీ కూడా రాసింది, ఒక మహిళగా నన్ను నేను ప్రేమించుకుంటున్నాను. ఒక మహిళగా నన్ను చూసి నేను గర్వపడుతున్నాను. ఒక మహిళగా నన్ను చూసుకొని నేను చాలా ఎగ్జైట్ కి గురవుతున్నాను అంటూ రాసింది.



# క్లీవేజ్ షో మెరుపుల కపూర్ బ్యూటీ





**2019** లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ తో కెరీర్ ను ప్రారంభించిన ఆకాశ రంజన్ కపూర్ ఆ తర్వాత బుల్లితెర మరియు వెండి తెరపై తనదైన ముద్ర వేసేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ అభిమానులు మాట్లాడుకుంటూ ఉంటారు. హీరోయిన్ గా ఈ అమ్మడి సినీ కెరీర్ ఆశించిన స్థాయిలో సంతృప్తికరంగా లేదు. కానీ సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలు మాత్రం ఈమెను స్టార్స్ పక్కన నిలుపుతున్నాయి అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి ఆ స్థాయి ఫోటోలను షేర్ చేసింది.  ఈసారి క్లీవేజ్ అందాలతో మతి పోగొడుతుంది. ముందుకు వంగి మరీ తన అందాలను నెటిజన్స్ కి చూపిస్తున్న ఆకాశ రంజన్ కపూర్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయి అందంగా ఉన్నా కూడా పాపం ఈ అమ్మడికి అదృష్టం కలిసి రాకపోవడం వల్లే ఆఫర్లు రావడం లేదు అంటున్నారు. **2021** లో నెట్ ఫ్లిక్స్ లో వెబ్ సిరీస్ లో నటించడం ద్వారా ఈ అమ్మడు వెబ్ సిరీస్ లో అడుగు పెట్టింది. అక్కడ కూడా ఈ అమ్మడికి మంచి మార్కులు పడ్డాయి. రాబోయే రోజుల్లో ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా నిలవడం ఖాయం అంటూ ఇలాంటి ఫోటోలు చూసినప్పుడు ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఎర్రకోక డిజైనర్ బ్లౌజులో కిర్రెక్కిస్తోంది!



పా తి కే ళ్ల వయసు.. కేవలం ఆరేళ్ల కెరీర్ లో ప్రియాప్రకాష్ వారియర్ సాధించినదేమిటి? అంటే.. నటిగా పరిణతి చెందింది. ఒరు ఆధార్ లవ్ చిత్రంతో మలయాళంలో అడుగుపెట్టిన ఈ బ్యూటీ వింక్ గాళ్ గా పాపులరైన సంగతి తెలిసిందే. ఒకే ఒక్క కన్ను గీటుడు దృశ్యంతో ఈ బ్యూటీ అనంతంగా హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పటికీ ఎప్పటికీ తనను వింక్ గాళ్ అని పిలవనిదే .. ఏదీ ముందుకు సాగదు. అయితే ఈ ఆరేళ్ల కెరీర్ లో ప్రియా ఏం నేర్చుకుంది? అంటే నటిగా వృత్తిపరంగా అలాగే వ్యక్తిగతంగా ఉత్తమంగా మారిందని అభిమానులు అంటున్నారు. మునుపటితో పోలిస్తే తనలో పరిణతి ఎంతగానో పెరిగింది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లోను ప్రియా ప్రకాష్ జరంత జోరుగా ఉంది. ఇటీవల బోల్డ్ ఫోటోషూట్లతో యువతరాన్ని ఆకర్షిస్తోంది. గ్లామర్ డాళ్ పాత్రలతో పాటు నటిగా నిరూపించుకునే అవకాశాల కోసం వేచి చూస్తోందట. %సూశ్రీంశీ =ఝుస% - స్టార్ హీరోయిన్ బేబి బంప్‌ని దాస్తోంది! ప్రియా ప్రకాష్ ఓవైపు పెద్ద తెర అవకాశాలు.. మరోవైపు ఓటీటీ అవకాశాల్ని ప్రియా ఒడిసిపట్టుకుంటోంది. ఇంతకుముందు యువహీరో నితిన్ సరసన అంధాధున్ రీమేక్ లో అవకాశం అందుకున్న ప్రియా ప్రస్తుతం టాలీవుడ్ లో అవకాశాల కోసం వేచి చూస్తోంది. ఇంతలోనే ప్రియా స్టన్నింగ్ క్యాచీ ఫోటోషూట్లు నెట్ ని షేక్ చేస్తున్నాయి. తాజాగా ప్రియా షేర్ చేసిన ఫోటోగ్రాఫ్ ఎంతో ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. డిజైనర్ బ్లౌజ్, రెడ్ శారీలో ప్రియా ఎంతో ట్రెడిషనల్ గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.

